వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 29 విశాఖపట్నం, 3 నవంబరు 2022 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటీపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

## ఈ నెల 11,12 తేదిలలో ప్రధాన మంత్రి విశాఖ పర్యటన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 11,12 తేదిలలో ప్రధాన మంత్రి జిల్లా పర్యటన పురష్కరించుకొని అవసరమైన ఏర్పాట్లు గావించాలని రాజ్య సభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున , పోలీసు కమిషనర్ సి.హెచ్. శ్రీకాంత్, జి.వి.ఎం.సి కమిషనర్ రాజాబాబు, ఎ.యు వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి, ఎ.యు రిజిస్ట్రార్ కృష్ణ మోహన్, శాసన సభ్యులు చెవిరెడ్డిభాస్కర్ రెడ్డిలతో కలసి ఆంధ్రాయూనివర్సిటి ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండును పరిశీలించారు. ప్రధానమంత్రి బహిరంగ సభ నిర్వహణకు సంబంధించి సభా వేదిక ఏర్పాట్లు , పబ్లిక్ సిటింగ్ ఏర్పాట్లు, పార్కింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ భారత దేశ ప్రధానమంత్రి ఈ నెల 11న విశాఖపట్నం చేరుకుంటారని, డిఫెన్స్ నందు రాత్రి బస చేస్తారని తెలిపారు. 12వ తేది ఉదయం ఎ.యు ఇంజనీరింగ్ కాలేజినందు బారీ బహిరంగ సభతో పాటు ఏడు శంఖుస్థాపనలు/ప్రారంబోత్సవాలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు.

జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు సుమారు రూ.10,472 కోట్ల విలువగల 7 మెగా ప్రాజెక్టులకు శంఖుస్థాపనలు/ప్రారంబోత్సవాలను ప్రధానమంత్రి ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఇంజనీరింగు కాలేజీ గ్రౌండులో 18.5 ఎకరాలు మరియు ప్రక్కనే ఉన్న11 ఎకరాలలో బహిరంగ సభకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో వివిద కార్పోరేషన్ ల చైర్మన్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో ఆడియాలజీ సేవలు



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ఆడియాలజిస్ట్ సేవలు అందుబాటు లోకి వచ్చాయి. నూతనంగా ఎన్.మస్తాన్ వల్లి ఆడియాలజిస్ట్ గా జాయిన్ అయ్యారు. చెవి, ముక్కు, గొంతు సమస్యలకు సంబంధించి ప్రాథమిక చికిత్స అందించడం జరుగుతుందని ఆడియాలజిస్ట్ మస్తాన్ వల్లి తెలిపారు. వినికిడికి సంబంధించి సర్జరీ మినహా అన్ని రకాల సమస్యలకు చికిత్స అందించబడుతుందని, నత్తి, సరిగా

(మిగతా 2లో)

## ప్రజలభాగస్వామ్యంతోనే ప్రజాస్వామ్యం బలోపేతం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజల భాగస్వామ్యంతోనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం వై.వి.ఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన జి.ఎం.సి బాలయోగి ధర్మనిధి ప్రసంగంలో ఆయన 'పార్లమెంటరీ డెమక్రసీ' అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎం.వెంకయ్య నాయుడు మాట్లాడుతూ తాను, బాలయోగి ఏయూ న్యాయ కళాశాల నుంచి ఎదిగి రాజ్యసభ,లోక్‌సభలకు అద్యక్ష స్థానాలలో నిలవడం ఎంతో గర్వకారణమన్నారు. బాలయోగి ఎంతో మృదుస్వభావిగా ఉంటూ సభను నడిపించిన విధానం గుర్తుచేసుకున్నారు. జి.ఎం.సి బాలయోగితో తనకున్న అనుబంధం, తాను పుట్టి పెరిగిన కోనసీమ ప్రాంత అభివృద్ధికి బాలయోగి పడ్డ తపన, చేసిన కృషిని వివరించారు.

చట్టసభల్లో అడిగిడే వారు తమ ప్రవర్తన, మాటతీరును ఎంతో హుందాతనగా నిలుపుకోవాలన్నారు. చట్టసభల్లో జరుగుతున్న కొన్ని సంఘటనలు ప్రజలు చూస్తున్నారని, వీటిని వారు వ్యతిరేకిస్తున్నారన్నారు. పార్టీలు సైతం తమ సభ్యులకు ప్రత్యేక నియమావళిని రూపొందించాలని సూచించారు. విద్యాసంస్థలు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.మన దేశంలో మేధస్సుకు కొదవ లేదని, దానిని గుర్తించి, ప్రోత్సహించడం ఎంతో అవసరమన్నారు. మనదేశ యువత అంతర్జాతీయ సంస్థలకు సిఈఓలుగా, కొన్ని దేశాలకు ప్రధానులుగా కూడా ఎదగడం నేడు మనం చూస్తున్నామన్నారు.యువతరం తమ జ్ఞానాన్ని పెంచుకోవడానికి, అనంతరం దానిని ఇతరులతో పంచుకోవడానికి దృష్టిసారించాలన్నారు. శారీరకంగా దృఢంగా ఉంటే మానసికంగా దృఢంగా ఉంటడం సాధ్యపడుతుందన్నారు. మన మూలాలను ఎప్పుడూ మరచిపోరాదన్నారు.





అచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ బాలయోగి శాంతస్వభావి అని, సముద్రమంత లోతు కలిగిన వ్యక్తి అని అన్నారు. ఆయన పేరుమీదుగా ధర్మనిధి ప్రసంగం ఏర్పాటు చేయడం, తొలి ప్రసంగాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అందించడం ఎంతో ప్రత్యేకమన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోను 2029 నాటికి 50 శాతానికి తీసుకువెళ్లడం లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన రెడ్డి పనిచేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా పూర్తి స్థాయిలో ఫీజు రీయింబ్స్‌మెంట్ వంటివి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. స్టార్టప్, ఇంక్యుబేషన్ రంగాలకు పెద్దపీట వేస్తూ యువతను ప్రోత్సహిస్తున్న విధానం వివరించారు. ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ చొరవతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం సాధ్యపడిందన్నారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, న్యాయకళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ తదితరులు, పెద్దసంఖ్యలో ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం తరపును ఎం.వెంకయ్య నాయుడుని సత్కరించారు.

## ఉక్రెయిన్ ప్రతిదాడి

### ఒక్కరోజే 1000 మంది రష్యా సైనికులు మృతి



**కీవ్:** తమ భూభాగాలపై మళ్లీ బాంబులతో విరుచుకుపడుతోన్న రష్యా దళాలపై ఉక్రెయిన్ ప్రతిదాడికి దిగింది. సరైన ఆయుధాలు లేని మాస్కో సైనికులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. ఈ ఘటనలో రష్యా భారీ మొత్తంలో సైన్యాన్ని నష్టపోయిందని ఉక్రెయిన్ రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. కీవ్ దాడుల్లో ఒక్క రోజే కనీసం 1000 మంది మాస్కో సేనలు మృతిచెందినట్లు పేర్కొన్నాయి.

ఉక్రెయిన్‌పై దాడి కోసం రష్యా ఇటీవల వేలాదిమంది సైనికులను ముందువరుసలో కొత్తగా మోహరించింది. వీరిలో చాలా మంది రిజర్విస్టులే. అయితే వీరి వద్ద సరిపడా ఆయుధాలు లేవని కొద్ది రోజుల క్రితం బ్రిటిష్ రక్షణ నిఘా వర్గాల నిపుణులు వెల్లడించారు. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ సేనలు వారిపై దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో ఒక్కరోజులోనే కనీసం

(మిగతా 2లో)

## ప్రపంచస్థాయి నిపుణులుగా పార్వతీపురం విద్యార్థులు : జమ్మాన



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలకు ఎదిగారని ఏ.పి.టిడ్కో ఛైర్మెన్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు. పర్యటనలో భాగంగా స్థానిక వేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులతో వినూత్న కార్యక్రమం అయిన అప్సాపై అవగాహన .ఈ కార్యక్రమంలో అప్సా ఏర్పాటు యొక్క ముఖ్య ఉద్దేశ్యంపై ఛైర్మెన్ సభా ముఖంగా వివరించడం జరిగింది.

పార్వతీపురంలో జన్మించి ,ఈ ప్రాంతములో విద్యనభ్యసించి ప్రపంచ దేశాలలో ఉన్నతమైన పదవులలో స్థిరపడిన వారిను, భారత దేశములో వివిధ రాష్ట్రాలలో ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నవారిని భారత దేశములో ఆంధ్ర రాష్ట్రంలో వ్యాపారాలు డాక్టర్స్ ఇంజనీర్స్ ప్రజాసేవలో అంకితమైనటు వివిధ వర్గాల వారి పెద్దలను అందరినీ సోషల్ మీడియా పార్వతీపురం పూర్వపు విద్యార్థుల వేదికగా ఒక చోట చేర్చి ఒకరికి ఒకరు కలిసి వారికున్నటు వంటి సమస్యలు, సమాలోచనలు తెలుపుకొని వాటి సాధన కొరకు అవసరమైన సలహాలు సూచనలు చేసుకొని ఒక సహృద్భావ వాతావరణముతో సంఘటితంగా కలిసి పనిచేసి తద్వారా వారి తన ప్రాంతాభివృద్ధి సహకరించాలనే సదుద్దేశంతో ఏర్పాటు చేయబడినదే అప్సా.ఏ పని చేసినా సమాజానికి ఉపయోగపడే విధముగా ఆలోచించి దానిని ఆచరించి చూపడం అనేది అప్సా లక్ష్యం.ఈ అప్సా ద్వారా ఎవరికైనా విద్య , వైద్యం భారతదేశం లో గాని విదేశాల లో విషయంలో గానీ, ఉద్యోగము విషయములో గానీ లేదా ఇంకేదైనా పెద్దల అభిప్రాయాలు కోసము గానీ తెలుసుకొనే విధముగా ఒక మంచి పుస్తకంలా ఉపయోగపడుతుంది అని చెప్పుటలో ఏటువంటి సందేహము లేదు అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డాక్టర్ చలపతిరావు మేధావులు లెక్చరర్స్ పెద్ద ఎత్తున విద్యార్థులు ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమరావతి యాత్ర మరింత ఆలస్యం ?

### ఏపీ సర్కార్ పిటిషన్ పై హైకోర్టు విచారణ





ఏపీలో వైసీపీ ప్రభుత్వం అమరావతి స్థానంలో తెరపైకి తెచ్చిన మూడు రాజధానుల్ని వ్యతిరేకిస్తూ ఒకే రాజధాని కోరుతున్న రైతులు అరసవిల్లికి పాదయాత్ర చేపట్టారు. దీనికి ప్రభుత్వం వైపు నుంచి ఆటంకాలు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో రైతులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో పాదయాత్ర రద్దు చేయాలంటూ ప్రభుత్వం కూడా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనికి హైకోర్టు నిన్న అంగీకరించలేదు. అయితే ఇవాళ మరో పిటిషన్ పై విచారణ జరిగింది.

రాజధాని రైతుల పాదయాత్రలో 2 వేల మందికి అనుమతి ఇవ్వాలని కోరుతూ రైతుల తరపున అమరావతి పరిరక్షణ సమితి పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై హైకోర్టు డివిజన్ బెంచ్ విచారణ జరిపింది. అయితే అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ పిటిషన్ విచారణార్హతపై అభ్యంతరాలు వ్యక్తంచేసింది. దీంతో హైకోర్టు కూడా స్పందించింది.

పాదయాత్రపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అసలు ఈ పాదయాత్రే రాజకీయ యాత్ర అని, పాదయాత్రలో భాగం

## కేంద్ర పథకాల అమలుపై ఆరా తీసిన కేంద్రమంత్రి మురళీధరన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** బుధవారం మండలంలోని మేజర్ పంచాయతీ తుమ్మపాల పరిసర ప్రాంతాల్లో కేంద్ర విదేశాంగ వ్యవహారాల శాఖ మంత్రి.వి మురళీధరన్ పర్యటించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలపై ఆరా తీశారు. లోక్ సభ ప్రవాస్ యోజన లో భాగంగా మంత్రి ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా అమలవుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. కోవిడ్ కష్టకాలంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ఉచిత బియ్యం పథకం సక్రమంగా ప్రజలకు అందే లేదని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది సక్రమంగా అమలు కాలేదని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ తెరిపించే ఆదుకోవాలని గ్రామంలోని రైతులు మంత్రిని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టాలని విన్నవించారు. కార్యక్ర హుమంలో మాజీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి వెంకట సత్యనారాయణ, పార్టీ నాయకులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, చదరం నాగేశ్వరరావు తదితర బిజెపి నేతలు అనకాపల్లి తాసిల్దార్ శ్రీరామ్ మూర్తి, పోలీస్అధికారులు తదితరులు పాల్గొన్నారు

## 11 వ వార్డులో సీసీ రోడ్లకు నగర మేయర్ శంకుస్థాపన



**అరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 11వ వార్డు బాలాజీ నగర్ ప్రాంతంలో సీసీ రోడ్లకు జీవీఎంసీ 26 లక్షల వ్యయంతోవిశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, 11వ వార్డు కార్పొరేటర్ గొలగాని హరి వెంకటకుమారి శ్రీనివాస్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు . రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి వార్డు మోడ్రన్ వార్డు గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రతి వార్డులో శంకుస్థాపనలు ప్రారంభించామని మేయర్ గొలగాని అన్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు

Azadi Ka Amrit Mahotsav
విజిలెన్స్ అవగాహన వారోత్సవం
31 అక్టోబర్ నుండి 6 నవంబర్ 2022 వరకు
ఒక అభివృద్ధి చెందిన అవినీతి రహిత భారతదేశం కోసం
ఖాతాదారులకు విజ్ఞప్తి
- దయచేసి చట్టబద్ధమైన చార్జీలకు మించి మరియు పైబడి ఎలాంటి చెల్లింపు చేయవద్దు.
- దయచేసి మీరు చెల్లించిన దానికి రశీదు / టికెట్ కావాలని అడగండి.
- రైల్వే ఉద్యోగి ఎవరైనా మిమ్మల్ని లంచం అడిగిన లేదా అవినీతికి పాల్పడిన దయచేసి మీ ఫిర్యాదు పంపండి: **సీనియర్ డిప్యూటి జనరల్ మేనేజర్ (SDGM), ఈస్ట్ కోస్ట్ రైల్వే, చంద్రశేఖరపూర్, భువనేశ్వర్-751017, టెలిఫోన్: 0674-2300230, ఫ్యాక్స్ నెం. 0674-2301328 మరియు ఇ-మెయిల్ ఐడి: sdgm@ecor.railnet.gov.in.**
- దయచేసి ఫిర్యాదు నందు సంతకం చేయండి మరియు మీ సరియైన చిరునామా ఇవ్వండి. ఇ-మెయిల్ ఫిర్యాదునకు పూర్తి పోస్టల్ చిరునామాతో కుడిన సంతకం చేసిన కాపి జతపరచుట తప్పనిసరి.
- ఒకవేళ మీ పేరును గోప్యంగా ఉంచాలి అనుకుంటే దయచేసి ఆ విషయం ఫిర్యాదులో తెలియచేయండి మరియు మీ ఫిర్యాదును మూసిన / సెక్యూర్డ్ కవరులో కవరు పైభాగమున **"ప్రజా ప్రయోజనం బహిర్గతం క్రింద ఫిర్యాదు మరియు సమాచారకర్తల సంరక్షణ లేదా PIDPI "** అని వ్రాసి **సెక్రెటరీ, సెంట్రల్ విజిలెన్స్ కమీషన్, సతర్కట భవన్, బ్లాక్-A, GPO కాంప్లెక్స్, INA, న్యూఢిల్లీ-110023** చిరునామాకు పంపాలి.
- మీరు ఏదైనా రైల్వేలలోని అవినీతికి సంబంధించి ఫిర్యాదు చేయాలనుకుంటే, **విజిలెన్స్ హెల్ప్ లైను నెం. 8455885031**నకు మీరు ఫోన్ చేయండి & తెలియ చేయండి.

విజిలెన్స్ హెల్ప్ లైన్ నెం 8455885031
ఈస్ట్ కోస్ట్ రైల్వే
www.eastcoastrail.indianrailways.gov.in
PR/651/N/22-23

# చింతపల్లి కంటి ఆసుపత్రికి రెండేళ్లు



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): పాడేరు ఐటీడీఏ సహకారంతో చింతపల్లి ఏరియా ఆసుపత్రి కేంద్రంగా " దృష్టి " ఐ కేర్ ఏర్పాటుచేసి నేటికీ రెండేళ్లు పూర్తి అయిందని దృష్టి ఐ కేర్ మేనేజింగ్ డైరెక్టర్, కన్సల్టెంట్ అండ్ ఆప్టో మెట్రిస్ట్ గాలి జగన్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నాటి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సలిజామల వెంకటేశ్వరరావు, పాడేరు అదనపు జిల్లా వైద్యాధికారి లీలా ప్రసాద్ చేతుల మీదుగా చింతపల్లి ఏరియా ఆసుపత్రి కేంద్రంగా దృష్టి ఐ కేర్ ద్వారా కంటి రోగులకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చి నేటికీ రెండేళ్లు పూర్తి కావడమే గాక ఈ రెండేళ్లలో సుమారు 15 వేల మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు, వారిలో అవసరమైన సుమారు 32 మందికి శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగిందని, మరో వెయ్యి మందికి పైగా ఉచిత కళ్లద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, శస్త్ర చికిత్సలు కూడా నిపుణులైన పర్యవేక్షణలో చేయించడం వలన మన్య ప్రాంతంలో కంటి సమస్యలతో సతమతమవుతున్న అనేకమందిని అందత్వ సమస్య నుండి బయటపడవేయగలిగామని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. దృష్టి ఐ కేర్ ద్వారా ఆసుపత్రికి సుమారు 15 కిలోమీటర్ల లోపు కంటి సమస్యతో బాధపడుతూ ఆసుపత్రికి రాలేని పరిస్థితులలో ఉన్న కంటి రోగులకు ఇంటి వద్దకే నేత్ర వైద్య సేవలు అందించడం జరిగాయని, జరుగు తున్నాయని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, మన్యప్రాంత ప్రజానీకం, పాత్రికేయుల సహాయ సహకారాలతోనే దృష్టి ఐ కేర్ ప్రజలకు ఎన్నో సేవలను అందించగలిగిందని, తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇదేవిధంగా రాబోవు కాలంలోనూ మరింత సహకారం అందించి తమ సేవలను మరింత విస్తరించేలా ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని ఆయన కోరారు.

# వెంకంపేటలో ఆరోగ్య ఉప కేంద్ర భవనం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల గ్రామ ప్రజలందరికీ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా, ప్రజలందరికీ ఆరోగ్య భరోసా కల్పించేలా ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో ఆరోగ్య ఉప కేంద్ర భవనంను ఏర్పాటు చేస్తు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా పార్వతీపురం నియోజకవర్గం వ్యాప్తంగా ఇప్పటికే నూతన భావనల నిర్మాణ పనులు ప్రారంభం చేయడమే కాకుండా కొన్ని గ్రామాల్లో ప్రారంభం చేసి వైద్య సేవలు ప్రజలకు అందివ్వడం కూడా జరుగుతుంది అని బుధవారం పార్వతీ పురం మండలం వెంకంపేట గ్రామంలో వేల్ నేస్ సెంటర్ భవనం శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే తెలియపరిచారు. శంకుస్థాపన కార్య క్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పంచా యతీరాజ్ శాఖ అధికారులు సాధన స్వాగతం పలికి పుష్ప గుచ్చములతో గౌరవించడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే వాళ్ళ అందరితో కలిసి నూతన భవన శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి అనతి కాలంలోనే ఆరోగ్య కేంద్ర భవనం నిర్మాణం పూర్తిచేసుకుని గ్రామ ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులకు మరియు స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేస్తూ భవన నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో కూడుకొని అనుకున్న గడువులోపు పూర్తి చేసి ప్రజాసేవలోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల ఎంపీపీ మజ్జి శోభారాణి, జడ్పిటిసి బలగ రేవతమ్మ, వైస్ ఎంపీపీ సిద్దా జగన్నాధరావు, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, గ్రామ సర్పంచ్ తీల్ల కృష్ణారావు, మాజీ సర్పంచ్ తీల్ల శివున్నాయుడు, మండల ఎంపీడీవో పంచాయతీల శాఖ డిఈ, ఏ ఈ మరియు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


స్టార్ లైఫ్ గ్లోబల్ (హైద్రాబాద్), విశాఖ సంస్కృతి మాస పత్రిక ఆధ్వర్యంలో.. ఆహ్వానం

ప్రముఖ పర్సనాలిటీ డెవలప్ మెంట్ ట్రైనర్
శ్రీ దాసరి వీరా రెడ్డి గారు రచించిన
వ్యక్తిత్వ వికాస పుస్తకాల
ఆవిష్కరణ - మహోత్సవం
& ఆధ్యాత్మిక ప్రసంగం



నవంబర్ 13 - 2022 ఉదయం 10 గం - 1 గం వరకు
వేదిక :పౌర గ్రంధాలయం,ద్వారకా నగర్ ,
విశాఖపట్నం

ముఖ్య అతిథి:
శ్రీ మతుకుమిల్లి శ్రీ భరత్ గారు
ప్రెసిడెంట్,గీతం యూనివర్సిటీ
(మార్చుకోవడమే.. మార్గం.. పుస్తక ఆవిష్కర్త )

గౌరవ అతిధులు :
మీ జీవితం.. మీ చేతుల్లో.. పుస్తక ఆవిష్కర్త:
శ్రీ బ్రహ్మ కుమారీ రామేశ్వరి గారు
ఆధ్యాత్మిక శిక్షకురాలు
శ్రీ బ్రహ్మ కుమారీ విమల గారు
ఆధ్యాత్మిక శిక్షకురాలు
శ్రీ శిరేల సన్యాసి రావు గారు
ఎడిటర్,విశాఖ సంస్కృతి మాస పత్రిక
శ్రీ మేడా మస్తాన్ రెడ్డి గారు
కార్యదర్శి, క్రియేటివ్ కామెడీ క్లబ్

" చికాగో మత సమ్మేళనం కోసం..
వివేకానంద గురించి రాసిన లేఖలో
వివేకానంద గురించి మాట్లాడుతూ..
సమ్మేళనంలో ప్రసంగించేందుకు
అతని అర్హతను ప్రశ్నించడం అంటే..
సూర్యుడు వెలుగునివ్వడానికి
అర్హతేమిటని ప్రశ్నించడమే.. "
- డా. జె. రైట్

భక్తి,జ్ఞానం,వివేకం అణువు అణువున
నింపుకున్న ఆత్మబంధువులు
అందరికీ.. ఆధ్యాత్మిక అభిరుచి
కలిగిన ఆత్మీయ అతిధులు
అందరికీ స్వాగతం

అందరూ ఆహ్వానితులే..

www.starlifeglobal.com For Details Cont: 9603265906


## (మొదటి పేజీ తరువాయిలు)

### చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో ఆడియాలజీ సేవలు

మాట్లాడ లేకపోవడం వంటి సమస్యలు ఉన్న పిల్లలు 3 నుండి 14 ఏళ్ల మధ్య వయసు ఉన్నవారికి స్పీచ్ థెరపీ ఇవ్వటం జరుగుతుందని ఆయన అన్నారు. మొత్తం 21 రకాల చికిత్సలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ప్రాంత ప్రజలు తమ సేవలను వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

### ఉక్రెయిన్ ప్రతిదాడి

1000 మంది క్రెమ్లిన్ సైనికులు మృతిచెందినట్లు ఉక్రెయిన్ రక్షణశాఖ వర్గాలు తెలిపాయి. ఈ ప్రత్యేక 'సైనిక చర్య'లో ఇప్పటివరకు రష్యా 71వేల మందికి పైగా సైనికులను నష్టపోయినట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. అయితే తాజా మరణాలపై రష్యా నుంచి ఎలాంటి స్పందన రాలేదు.

ఉక్రెయిన్‌పై సైనిక చర్య కోసం ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్ సైనిక సమీకరణ చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే అనేక మంది రిజర్విస్టులను వెనక్కి పిలిపించి ఉక్రెయిన్‌లో యుద్ధానికి పంపించారు. రష్యా అధికారుల ప్రకారం ప్రస్తుతం 41వేల మంది రిజర్విస్టులు ఉక్రెయిన్ దళాలతో పోరాడుతున్నట్లు తెలుస్తోంది.

కెర్చ్ వంతెన పేలుడు తర్వాత ఉక్రెయిన్-రష్యా మధ్య పరిస్థితులు మరింత తీవ్రరూపం దాల్చిన విషయం తెలిసిందే. ఈ పేల్చివేతకు ప్రతీకారంగా ఉక్రెయిన్ భూభాగాలపై రష్యా దళాలు పెద్దఎత్తున బాంబులతో విరుచుకుపడుతున్నాయి. దీంతో కీవ్ సహా అనేక ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

## ఎమ్మెల్యే కన్నబాబురాజుకు వ్యతిరేకంగా అసమ్మతి ఫ్లెక్సీలు

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం అచ్యుతాపురం మండలం దొప్పెర్ల పంచాయతీలో వైసీపీలో వర్గ విభేదాలు మొదలయ్యాయి.

అచ్యుతాపురం మండలం దొప్పెర్ల పంచాయతీలో వైసీపీలో వర్గ విభేదాలు మొదలయ్యాయి.

అచ్యుతాపురం మండలం దొప్పెర్ల పంచాయతీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నబాబురాజుకు సొంత పార్టీ నేతల నుంచి నిరసన సెగ తగిలింది. వైసీపీ సర్పంచ్ కె. చిన్నారావు ఎమ్మెల్యేపై నిరసనకు దిగారు. ప్రతి ఇంటికి వెళ్లి కన్నబాబురాజుకు వ్యతిరేకంగా బోర్డులు పెట్టారు. కన్నబాబురాజు తీరుకు నిరసనగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. తప్పు చేయనని గొప్పగా చెప్పి.. తప్పు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కన్వర్షన్ అయిన భూమిని అమ్ముకుంటూ రైతులకు, ప్రజలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. తమ ఊరికి జరిగిన అన్యాయం గురించి చిట్టా ఉందని తెలిపారు.

## కుమార్తె వివాహానికి సీఎం జగన్‌కు శుభలేఖ అందించిన అలీ దంపతులు



టాలీవుడ్ కమెడియన్, ఏపీ ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు అలీ నేడు సతీసమేతంగా సీఎం జగన్ ను కలిశారు. త్వరలో జరగనున్న తమ కుమార్తె వివాహానికి రావాలంటూ సీఎం జగన్ ను ఆహ్వానించారు. ఈ మేరకు ఆయనకు శుభలేఖ అందించారు. అంతేకాదు, తనకు ప్రభుత్వంలో సలహాదారు పదవి ఇవ్వడం పట్ల కూడా సీఎంకు అలీ కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంను కలిసిన అనంతరం అలీ మీడియాతో మాట్లాడారు. సీఎం తన కేటాయించిన బాధ్యతలను నిర్వర్తిస్తానని, ఇక నుంచి మరో అలీని చూస్తారని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ మొత్తం 175 సీట్లు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జగన్ ను ప్రజలు నమ్ముతున్నారని, ఆ నమ్మకంతోనే 151 సీట్లు ఇచ్చారని, వచ్చే ఎన్నికల్లో 175 సీట్లలో గెలిపిస్తారని వివరించారు.

ఇక ఇటీవల పరిణామాలపైనా అలీ తన అభిప్రాయాలను పంచుకున్నారు. బూతులు తిట్టడమే రాజకీయాలు అనుకోవడం సరికాదని హితవు పలికారు. సహనం కోల్పోయి మాట్లాడితే ప్రజలే తిరగబడతారని హెచ్చరించారు.

## ప్రపంచకప్‌లలో అత్యధిక పరుగులు సాధించిన బ్యాట్స్ మెన్‌గా విరాట్ కోహ్లీ

**న్యూఢిల్లీ:** ప్రపంచకప్ లలో అత్యధిక పరుగులు సాధించిన బ్యాట్స్ మెన్ గా టీమిండియా క్రికెటర్ విరాట్ కోహ్లీ నిలిచాడు. పురుషుల టీ20 ప్రపంచకప్లలో 2014లో మహేల జయవర్ధనే నెలకొల్పిన 1016 పరుగుల రికార్డును అధిగమించి ఆల్టైమ్ అత్యధిక పరుగులు సాధించిన క్రికెటర్ గా విరాట్ కోహ్లీ నిలిచాడు.అడిలైడ్లో బంగ్లాదేశ్తో జరిగిన గ్రూప్ 2 టీమిండియా నాలుగో గేమ్లో కోహ్లీ ఈ రికార్డును బద్దలు కొట్టాడు. టీ20 ప్రపంచ కప్లలో 80 కంటే ఎక్కువ సగటు.. 130 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్తో మైలురాయిని అధిగమించాడు. బుధవారం విరాట్ కోహ్లీ ఎదుర్కొన్న 13వ బంతికి సింగిల్ తీసి జయవర్ధనే చేసిన అత్యధిక పరుగుల మైలురాయిని దాటేశాడు.తన ఐదో టీ20 ప్రపంచ కప్లో ఆడుతున్న కోహ్లీ 12 అర్ధ సెంచరీలు సాధించి తన 23వ ఇన్నింగ్స్లో పోటీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు.కోహ్లీ (773) కంటే తక్కువ బంతులను (754 బంతులు) ఎదుర్కొన్నప్పటికీ జయవర్ధనే తన రికార్డును నెలకొల్పడానికి 31 ఇన్నింగ్సు ఆడాడు.

| పంచాంగం | గురువారం 3-11-2022<br>శుభకృత్ నామ సంవత్సరము<br>దక్షిణాయణం శరదృతువు<br>కార్తీక మాసం |
|---|---|
| తిథి | : దశమి సా. 07.52 |
| నక్షత్రం | : శతభిషం రా. 12.50 |
| వర్జ్యం | : ఉ. 08.49 ల 10.20 |




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు
ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607


## టీడీపీపై విజయసాయి ట్విట్టర్ దాడి

**అమరావతి:** పాలనా రాజధాని విశాఖకు అడ్డుపడుతూ.. ఉత్తరాంధ్రకు తీరని ద్రోహం తలపెడుతున్న టీడీపీపై అక్కడి ప్రజాగ్రహం పెల్లుబిక్కుతోంది. ఈ క్రమంలో వైఎస్సార్ సీపీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి.. టీడీపీ సీనియర్ నేతకు ట్విట్టర్ ద్వారా చురకలంటించారు.

ఉత్తరాంధ్రలో టీడీపీ ఒక్క అసెంబ్లీ, లోక్‌సభ స్థానం కూడా గెలవకుండా చేయడానికి నీలాంటి ఒక్కడు చాలు అచ్చం అని వ్యంగ్యం ప్రదర్శించారు విజయసాయిరెడ్డి. 'టెక్కలిలో నీ 'టెంకాయ' ఈసారి ఎలాగూ ముక్కలు అవుతుంది. పాలనా రాజధానిగా వైజాగ్ కాకుండా భ్రమరావతి రియల్ ఎస్టేట్ మాఫియాకు దళారిలా మాట్లాడుతున్నావ్. చరిత్ర హీనుడిగా మిగిలిపోతావ్' అంటూ విమర్శ గుప్పించారు.

మరో ట్వీట్‌లో.. బీసీలకు దక్కుతున్న ప్రాముఖ్యత ఓర్వలేకున్నాడంటూ చంద్రబాబుపై ఎంపీ విజయసాయిరెడ్డి మండిపడ్డారు.

బీసీలు జడ్జిలుగా పనికిరారని కొలీజియానికి లేఖ రాశావే చంద్రం! చెప్పులు మోసేవారిని అందలమెక్కించావు తప్ప పేదలను మనుషులుగా చూశావా? జనాభా ప్రాతిపదికన బీసీలకు ప్రాతినిధ్యం కల్పించిన చరిత్ర జగన్ గారిది. 'వెన్నుపోటు' మాత్రమే తెలిసినవాడివి. బ్యాక్ బోన్ కులాల గురించి నీకెందుకు బాబూ? అంటూ టీడీపీ అధినేత, ప్రతిపక్ష నేతకు చురకలు అంటించారు.

గంజాయి పాత్రుడు, బొల్లి రవీంద్ర, మలమల రాముడు, బండ సత్తిలకు కళ్లు నెత్తికెక్కితే బీసీల స్థితిగతులు మారినట్టా చంద్రం? వీళ్లను అడ్డం పెట్టుకుని బిసిలను మోసం చేశావు. నీ 14 ఏళ్ల పాలనలో బీసీలను నానా రకాలుగా అవమానించినందుకే వారు గుణపాఠం నేర్పారు. మళ్లీ చిత్తుచిత్తుగా ఓడిస్తారు.

### 'విశాఖ రాజధాని' అవకాశాన్ని వినియోగించుకోకపోతే చరిత్రహీనులుగా మిగిలిపోతాం



ఉత్తరాంధ్ర వెనుకబాటుకు చరిత్ర ఉందని, గతంలో పాదయాత్ర సందర్భంగా వైఎస్ జగన్ ఇక్కడి పేదరికాన్ని గుర్తించారని ఏపీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని ఆమదాలవలసలో విశాఖ రాజధాని సాధన ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో తమ్మినేని కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమి కోసం, జీవించే హక్కు కోసం, భుక్తి కోసం గతంలో ఇక్కడి ప్రజలు ఎలుగెత్తారని వివరించారు. ఇప్పుడు విశాఖ రాజధాని ద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధికి అవకాశం వచ్చిందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోకపోతే చరిత్రహీనులుగా మిగిలిపోతామని అన్నారు. అనవసర పట్టింపులకు పోకుండా ఉత్తరాంధ్రలోని అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని తమ్మినేని పిలుపునిచ్చారు. వికేంద్రీకరణకు మద్దతు ఇవ్వకపోతే నష్టపోయేది మనమేనని అన్నారు.

ఒక్క రాజధాని వద్దని మూడు రాజధానులే ముద్దు అని వ్యాఖ్యానించారు. అమరావతి కోసం 30 వేల ఎకరాలు తీసుకోవడం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమేనని తమ్మినేని ఈ సందర్భంగా ఆరోపించారు.

## ట్రాక్టర్‌పై తెగిపడ్డ విద్యుత్ వైర్లు

### ఆరుగురు సజీవదహనం

జిల్లాలోని బొమ్మనహాల్ మండలం దర్గాహొన్నూరు ఘోర ప్రమాదం చోటు చేసుకుంది.

అనంతపురం: జిల్లాలోని బొమ్మనహాల్ మండలం దర్గాహొన్నూరు ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ట్రాక్టర్‌పై విద్యుత్ తీగలు తెగిపడటంతో ఆరు మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. దర్గాహొన్నూరు గ్రామానికి చెందిన కూలీలు పొలంలో మొక్కజొన్న కంకుల కోతకు వెళుతుండగా విద్యుత్ మెయిన్ వైర్లు ఒక్కసారిగా తెగిపడ్డాయి. దీంతో ఆరుగురు మహిళా కూలీలు అక్కడికక్కడే సజీవ దహనం అయ్యారు. సంఘటనా స్థలిలో కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. వెంటనే సమీప గ్రామస్తులు అక్కడకు చేరుకుని తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఒకే గ్రామానికి చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోవడంతో దర్గాహొన్నూరులో విషాదఛాయలు అలముకున్నాయి.

కాగా... దర్గాహొన్నూరు సమీపంలో విద్యుత్ తీగలు వేలాడుతున్నప్పటికీ విద్యుత్ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని.. ఆరుగురు మహిళా కూలీల మరణానికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని బాధితులు ఆరోపిస్తున్నారు.

వి-శాఖ సమాచారమ్

గురువారం 3-11-2022

# అతిథి దేవో భవ

అతిథిరూపంలో ఆ పరమేశ్వరుడికన్నా గొప్పవాళ్ళు రావచ్చు. అందుకే పూజలో కూర్చున్నప్పుడు... శాస్త్రం మినహాయింపు ఇచ్చింది. పూజ చేస్తుంటే లేవకూడదన్నది నియమం. కానీ పూజచేస్తుండగా గురువుగారొచ్చినా, మహాత్ములు వచ్చినా పూజ విడిచిపెట్టి వెళ్ళి వారిని ఆదరించాలి. ఎందుకొచ్చారో కనుక్కుని పంపించి తరువాత పూజచేసుకోవాలి. అంతే తప్ప 'నేను పూజలో ఉన్నాను కాబట్టి వారిని చూడను' అని అనకూడదు. అతిథిరూపంలో వచ్చినవాడు మహాత్ముడయితే వారిని సేవించకుండా తనదగ్గర కూర్చోవడాన్ని పరమేశ్వరుడు కూడా సహించడు. గజేంద్రమోక్షం కథామూలం అదే కదా!

ఒకానొకప్పుడు ద్రవిడదేశంలో ఇంద్రద్యుమ్నుడనే రాజు అంతఃపురాన్ని విడిచిపెట్టి ఒక కొండమీదున్న ప్రశాంత ప్రదేశంలో కూర్చుని జపం చేసుకుంటున్నాడు. ఆ సమయంలో మహాత్ముడయిన అగస్త్యుడొచ్చాడు. ఇంద్రద్యుమ్నుడు లేచి నమస్కరించి అర్ఘ్యపాద్యాలిచ్చి ఉంటే తరించిపోయి ఉండేవాడు. కానీ ఆయన వస్తే నాకేంటన్నట్లు ఉండిపోయాడు. 'నీవు తమోగుణంతో ప్రవర్తిస్తున్నావు కాబట్టి వచ్చే జన్మలో ఏనుగువయి పుడతావు' అని శపించాడు అగస్త్యుడు.

అయితే ఈ జన్మలో జపతపాదులు చేసావు కాబట్టి నీ ప్రాణంమీదికి వచ్చినప్పుడు పరమేశ్వరుడు గుర్తొచ్చి శరణాగతి చేస్తావని వరమిచ్చాడు. అందుకని ఏనుగుగా పుట్టిన తరువాత మొసలికి చిక్కి ప్రాణం పోతున్న దశలో శరణాగతి చేసి విష్ణువుని పిలిచాడు. "అతిథి దేవోభవ" అని శాస్త్రం అన్నదీ అంటే అంత మర్యాదతో కూడుకున్న వాక్యం అది. అమర్యాద అంటే అతిథిని పూజించకుండా వుండటం అంటే... ఇంటికొచ్చిన వాళ్ళకు అన్నం పెట్టకుండా ఉండడం అని కాదు. నువ్వు అన్నం పెట్టావా, ఫలహారం పెట్టావా ... అన్న లెక్క ఉండదు. నీ మర్యాద ఎటువంటిదన్నదే ప్రధానంగా ఉంటుంది.

కుటిల బుద్ధులయిన వారి ఇండ్లకు పోవద్దంటూ దక్షయజ్ఞం ఘట్టంలో పరమేశ్వరుడు.. పార్వతీ దేవితో చెప్పిందదే... పార్వతీ "వారేం నష్టపోతున్నారో వాళ్ళకు తెలియదు. దుర్మార్గులైన వారేం చేస్తారో తెలుసా...పరమ భాగవతోత్తములు, పూజనీయులు ఇంటికొస్తే ఆదరబుద్ధితో తలుపు తీయరు. 'రండిలోపలికి' అని పిలవరు. తలుపుకొద్దిగా తీసి కనుబొమలు ముడేస్తారు, ఎందుకొచ్చారన్నట్లు చూస్తారు, నిన్ను పలకరించరు, నువ్వలా బయటే చాలాసేపు కూర్చుని ఉంటే... వస్తున్నా ఉండండి.. అని ... ఆ తరువాత ఎప్పుడో వచ్చి పలకరిస్తారు. ఆ తరువాత వారు నీకు అన్నం పెట్టినా, పరమాన్నం పెట్టినా... నీ మనసుకు తగిలిన గాయాన్ని తట్టుకోలేవు. పార్వతీ! నా మాట విను. ఆదరబుద్ధి లేనివారి ఇంటికి వెళ్ళవద్దు." అని పరమశివుడంతటివాడు చెప్పాడు.

నీకు శక్తి ఉంది. అతిథికి మర్యాదలు ఘనంగా చెయ్యవచ్చు. శక్తిలేదు. అసలు చెయ్యలేకపోవచ్చు. చెయ్యలేకపోతే వచ్చిన నష్టం లేదు. చెయ్యలేకపోతున్నానన్నమాట పరమ మర్యాదతో చెప్పాలి. 'అయ్యా! నన్ను మన్నించండి. మీవంటి మహాత్ములు వస్తే ఇవ్వాళ నేను ఆతిథ్యం ఇవ్వలేకపోతున్నా. ఫలానా నిస్సహాయ పరిస్థితిలో ఉన్నాను. క్షమించండి" అని ఒక్కమాట చెబితే వారు పరవశించి వెళ్ళిపోతారు. ఆతిథ్యం అనేది అంత శక్తివంతమైంది.

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం ఆగదనే మనస్థాపంతో విశ్రాంత ఉద్యోగి మృతి



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం ఆగదనే మనస్థాపంతో విశ్రాంత విఆర్ఓ గూడెపు వీర భూపతి రాజు మృతి చెందారని వీర భూపతి రాజు మరణం ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి అన్నారు.చింతపల్లి, కొయ్యూరు మండలాల సరిహద్దు ప్రాంతమైన గొంది పాకల పంచాయతీ సమగిరి ఎర్రవరం ప్రాంతంలో హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం ఆగదనే మనస్థాపంతో మరణించిన గూడెపు వీర భూపతి రాజు మృతదేహానికి మంగళవారం ఆమె ఘన నివాళి అర్పించారు. గొంతు నొప్పితో బాధపడుతున్న ఆమె గత కొన్ని రోజులుగా ఆమెను మాట్లాడకూడదని వైద్యులు సూచించడంతో ఇంటికే పరిమితమైన ఆమె భూపతి రాజు మరణ వార్త విని చెలించిపోయారు. హుటాహుటిన ఎర్రవరం చేరుకుని రాజు మృతదేహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడేందుకు గొంతు నొప్పి కారణంగా ఆమె ఆదేశాల మేరకు ఆ పార్టీ స్థానిక మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు ఆమె మాటగా మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్టు గుబులుతోనే వీర భూపతి రాజు మృతి చెందరని, ఆయన మరణం చాలా బాధాకరమని, హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం ఎలాగైనా నిలుపుదల చేయాలని ప్రతిరోజు పరితపించిన ఆయన చివరి క్షణంలోనూ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం నిలుపుదల చేయాలని 32 గ్రామా ప్రజలను చైతన్యం చేస్తూ, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే ప్రాంతంలోని గిరి గ్రామాల ప్రజలు నిర్వాసితులు అవుతారని ఆలోచన చేసేవారన్నారు. అదే క్రమంలో ప్రజలకు ఏవిధమైన నష్టం జరుగుతోందోనని ఆలోచిస్తూ ప్రజలందరినీ చైతన్యం పరిచేవారన్నారు. ఇదే క్రమంలో సోమవారం వీరభూపతి రాజు హఠాన్మరణం చెందడం ఈ ప్రాంత ప్రజలను తీవ్ర ప్రసాదం లోకి నెట్టింది అన్నారు. వీర భూపతిరాజు మరణం ప్రభుత్వ హత్యగానే భావిస్తున్నామన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణకి ఈ మధ్యకాలంలో పాడేరులో రహస్య ఒప్పందలు జరుపుకున్న పాడేరు నియోజకవర్గ ప్రస్తుత శాసన సభ్యురాలు భాగ్యలక్ష్మి ఖచ్చితంగా సమాధానం చెప్పి తీరాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ నిర్మాణాలు నిలుపుదల చేసేంతవరకు తెలుగుదేశం పార్టీ ఈ 32 గ్రామాల ప్రజలతో కలిసి ఉద్యమం కొనసాగిస్తుందని అన్నారు. చీకటి ఒప్పందాలు వెనక్కి తీసుకోకపోతే రాబోయే రోజుల్లో మరింత ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, వీర భూపతి రాజు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం నిదాన దొడ్డిలో వెలసిన శ్రీ కామాక్షమ్మ అమ్మవారి ఆలయంలో ఉమ్మడి విశాఖ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పెదపాటి గోవింద్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ కోటిపల్లి శ్రీదేవి జేజబాబు సమక్షంలో అనకాపల్లి జిల్లా నూతన విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా మత్సుర్తి గంగారావు, ప్రధాన కార్యదర్శి చేబ్రోలు సూరిబాబు, కోశాధికారి ఓంపోలు ఆచారి ఎన్నుకోవడం జరిగింది... నూతన జిల్లా అధ్యక్షుడు మత్సుర్తి గంగా రావు. మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా పూర్తిస్థాయి మండల సమక్షంలో జిల్లా కమిటీ సభ్యులని వేయడం జరుగుతుంది అలాగే అందరి ఆశీస్సులతో సంఘ అభివృద్ధి కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో 23 మండలాల నుంచి విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 6న బ్రాహ్మణ కార్తీక వన మహోత్సవ సమారాధన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి గాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల ఆరో తేదీన కసింకోట లోనున్న గుప్తా ప్రభాకర చౌదరి ప్రమీలమ్మ తోటలో బ్రాహ్మణ కార్తీక వనమహోత్సవ సమారాధన జరుగుతుందని సంఘ గౌరవ అధ్యక్షులు కెవి గౌరీపతి, వెంపరాల శర్మ తెలిపారు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలకు క్విజ్ పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహించబడతాయని సాయంత్రం నాలుగు గంటలకు విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

# ఈ నెల 10 నుండి 21 వరకు కోటి తులసిపత్రి, కుంకుమ పూజలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రీ గౌరీ పంచాయతీ దేవాలయంలో 10 నుండి 21వ తేదీ వరకు వరకు కోటి తులసి పత్రి పూజ, కోటి కుంకుమ పూజా, కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆలయ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డేడ సన్యాసినాయుడు బుద్ధ రమణ జీ తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమమునకు సంబంధించి గోడ పత్రిక ని బుధవారం శ్రీ గౌరీ పంచాయతీ దేవాలయంలో ఆవిష్కరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ప్రతిరోజు 108 మంది దంపతులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. సుమారుగా 40 ఋత్విక్కులు కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు, కార్యదర్శి బుద్ధ రమణాజీ,కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ, ఆళ్ల రామలక్ష్మి నర్సింగరావు, పెంటకోట బాలకృష్ణ ,పెంటకోట ఉమామహేశ్వరరావు, కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గోపాలకృష్ణ శర్మ కోటి కుంకుమ పూజ ,తులసి పత్రి పూజ కార్యక్రమం నిర్వాహకులు బంకుపల్లి సత్తిబాబు, పొందూరు సూర్యనారాయణ శాస్త్రి, శేషు, తేజ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన నక్కపల్లి ఎఫ్ఎంఓ ప్రతినిధులు



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి వి మురళీధరను వ్యవసాయం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రతినిధులు స్థానిక విజయ రెసిడెన్షియల్ నందు కలిశారు. ప్రతిష్టాత్మకంగా ప్రధానమంత్రి ఆహార ఉత్పత్తిలో ప్రాసెసింగ్ మండల పిఎఫ్ఓ సీఈఓ గింజాల అప్పారావు ఆయనకు వినతిపత్రం అందజేసి ఎఫ్ ఎం ఓ సెంటర్ ను మండల కేంద్రంలో నిర్మించాలని తగు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. అలానే జలజీవన్ మిషన్లో భాగంగా ప్రతి గ్రామంలోనూ చిన్న తరహా పరిశ్రమలు కూడా ఏర్పాటు చేయాలని ఆయన మంత్రితో అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా కోల్డ్ స్టోరేజీ, గోడౌన్లను, మాంగో స్టోరేజీలను ఏర్పాటు చేయాలని తద్వారా రైతులు దళారుల దగ్గర మోసపోకుండా ఉంటారని కిట్టుబాటు ధరలను చూసి అమ్ముకోవడానికి రైతులు లాభపడ్డానికి అవకాశం ఉంటాదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు తదితర వ్యవసాయ ఉత్పత్తి కేంద్ర అనుచరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరికలు నెరవేర్చాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈనెల 11న విశాఖ వస్తున్న నరేంద్ర మోడీ విశాఖ సౌత్ కోస్టల్ రైల్వే జోన్‌తో పాటు, ఉత్తరాంధ్ర చిరకాల కోరికైన విశాఖ -వారణాశికి రైలు ప్రారంభించాలని వైయస్ ఆర్‌సిపి పట్టణ ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు కోరారు. వారణాసికి వెళ్లే యాత్రికుల లో 30శాతం ఉత్తరాంధ్ర వారేనని గుర్తు చేశారు. ద్రోణంరాజు సత్యన్నారాయణ, గుడివాడ గురునాధరావు , కొణతాల రామకృష్ణ పార్లమెంటు సభ్యులుగా ఉన్నప్పటి నుండి విశాఖ -వారణాశికి రైలు నడపాలన్న డిమాండ్ ఉన్నదని, వారందరితో కలిసి పనిచేసిన రమణ అప్పారావు అన్నారు.

ప్రస్తుత ఎం.పి.గా వున్న భీశెట్టి వెంకట సత్యవతి కూడా వారణాశి ట్రెయిన్ కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నారని, ఆమె పలుమార్లు పార్లమెంటు సమావేశాల్లో ప్రస్తావించటమే గాకుండా, రైల్వే మంత్రిని కలిసి నప్పుడల్లా అడుగు తున్నారని రమణ అప్పారావు అన్నారు.

నెలరోజులు క్రితం రైల్వే జోన్ రాదని కేంద్ర రైల్వే మంత్రి తేల్చేశారని,యిక జోన్ ఆగిపోయిందని ప్రగల్భాలు పలికిన తెలుగు దేశం నాయకులకు సిగ్గు వచ్చేలా, స్వయంగా ప్రధాని మోడీ, రైల్వే జోన్ భవన నిర్మాణ ప్రారంభోత్సవానికి రావటం హర్షదాయకమన్నారు.

180 కిలోమీటర్ల పాదయాత్ర, ఆమరణ నిరాహారదీక్షలు చేబట్టి రైల్వే జోన్ రావటానికి ముఖ్య కారకులైన మంత్రిగుడివాడ అమర్‌నాథ్ కు రమణ అప్పారావు అభినందనలు తెలిపారు.

# స్వచ్ఛందంగా పందులను నగర పరిధి దాటించిన పెంపకం దారులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని పందుల పెంపకం దారులు స్వచ్ఛందంగా తమ పందులను నగర పరిధి నుండి తరలిస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ పి. రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. జోన్-2, 5, 6, 7 పరిధిలో జివిఎంసి వెటర్నరి డాక్టర్ కిషోర్ ఆధ్వర్యంలో పందుల నిర్మూలనకు నలుగురు గన్ మెన్లతో ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేశామని ఒక్క రోజే 108 పందులను కాల్చి చంపామని, జోన్-2 పరిధిలో పందుల పెంపకం దారులు సుమారు 215 పందులను స్వచ్ఛందంగా నగర బయటకు తరలించారని, అలాగే మిగిలిన పందుల పెంపకం దారులు స్వచ్ఛందంగా తరలించాలని తెలిపారు. పర్యావరణానికి, నగర పరిశు భ్రతకు, ప్రజా ఆరోగ్యానికి పందుల వలన తీవ్ర విఘాతం కలుగుతుందని, తిండి కోసం రోడ్ల మీద డస్ట్ బిన్లలో ఉన్న వ్యర్థాలను చిందర వందరగా పడవేస్తున్నాయని అంతేకాకుండా చిన్న పిల్లలు, ముసలి వాళ్ళు ఉన్న ఇళ్లలో ఆహారం కొరకు చొరబడి వారిని గాయపరిచిన సందర్భాలు ఉన్నాయని, పందుల పెంపకం దారులకు ఎన్ని పర్యాయములు హెచ్చరించిననూ పందులను నగరం నుండి తరలించడం లేదని అందుకొరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పందుల నిర్మూలనా కార్యక్రమం చేపట్టడం జరిగిందని, గత పది రోజులలో ఇటువంటి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1500 పైనే పందులను నిర్మూలించడం జరిగిందని, దాని ఫలితంగా జోన్-2 పరిధిలోని పెంపకం దారులు మంగళవారం పందులను స్వచ్ఛందంగా నగరం నుండి తరలించడం, అలాగే అన్ని జోన్లలోని పెంపకం దారులు స్వచ్ఛందంగా తమ పందులను నగర బయటకు తరలించాలని కమిషనర్ తెలిపారు. పందుల నిర్మూలనలో విధులకు ఆటంకం కలిగించే పందుల పెంపకం దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

# గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం : ఎమ్మెల్యే బాబురావు



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): వైయస్సార్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అవలంబిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర అసెంబ్లీ ఎస్సీ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ బాబురావు ఇంటింటికి తిరిగి తమ ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అమలు అవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మత్స్యకారులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. నవరత్నాలు విద్యాదేవన ఒకటో తారీకు పెన్షన్ ఫలితాలు అందరినీ పేరుపేరునా జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ త చక్కగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరసింహమూర్తి జడ్పీటీసీ కాసులమ్మ, వై నాగేష్, యజ్జల అప్పలరాజు,పిక్కి నూకరాజు చంద్రరావు, బాబురావు,గోవిందా, వి బాబ్జి,స్థానిక నాయకులు వై ఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్యాంకు వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలు

పాడేరు, (విశాఖ సమాచారమ్): భారతీయ రిజర్వు బ్యాంకు సూచనల మేరకు జిల్లాలో ఈ నెల ఒకటవ తేదీ నుండి 30వ టీ వరకు బ్యాంకు కస్టమర్లకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా లీడ్ మేనేజర్ రవి తేజ తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమాలలో బ్యాంకు వినియోగారులకు ఆర్థిక అక్షరాస్యత, వినియోగారుల హక్కులు. ఇంటర్నెట్ సమస్యలు, పరిష్కారం, బ్యాంకు సమస్యల పరిష్కార మేకానిజం, వినియోగ దారులకు దూరమైన సేవలు, శివారు ప్రాంతాలలో బ్యాంకు సేవలు, తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. అందులో భాగంగా ఈ నెల ఐదవ తేదీ నుండి 25వ తేదీ వరకు విశాఖపట్నం, అనకాపల్లి, రాజమండ్రి, భద్రచాలం రీజియన్ పరిధిలో గల ప్రాంతాల్లో విస్తృత అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఐదవ తేదీన పాడేరు, పదవ తేదీన అరకు లోయ 17వ తేదీన చింతపల్లి, 24వ తేదీన చింతూరు, 25వ తేదీన రంపచోడవరంలలో సమావేశాలు జరుగు తాయన్నారు. అదేవిధంగా ఈ నెల 09వ తేదీ నుండి 29వ తేదీ నుండి మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామన్నారు. అందులో భాగంగా ఈ నెల 09వ తేదీన హుకుంపేట, 11వ తేదీన జి.మాడుగుల, 15వ తేదీన కొయ్యూరు, 16వ తేదీన ముంచింగిపుట్టు, 18వ తేదీన పెదబయలు, 19న అనంతగిరి, 21న దుంబ్రిగుడ, 22న కూనవరం, జి.కే.వీధి, 23 వై రామవరం, ఏటపాక, 25న అడ్డతీగల, మారేడుమిల్లి, 28న దేవీపట్నం, రాజఒమ్మంగి. 29న గంగవరం, విఆర్ పురం మండలాలలో గల ఆయా ఏమ్పిడిఓ కార్యాలయాలలో అవగాహనా కార్యక్రమాలు జరుగుతాయని రవి తేజ వివరించారు.

# ముడసర్లోవ పార్కు పనులను పరిశీలించిన అక్కరమాని



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13వ వార్డు ముడసర్లోవ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ తో కలిసి తూర్పు నియోజకవర్గసమన్వయ కర్త అక్కరమాని విజయనిర్మల పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్తీక మాసం దృష్టిలో ఉంచుకొని 23 లక్షలతో ఆట వస్తువుల పనులు జరుగుతున్నాయని, తెలిపారు. ఎన్నో ఏళ్ల చరిత్ర గల ముడసర్లోవ పార్కును అభివృద్ధి చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఎ.ఈ అప్పాజీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి చేరుకున్న అన్నమయ్య గృహ సాధన చైతన్య రథయాత్ర

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తిరుమల కొండపై సమతా ఆధ్యాత్మిక మూర్తి అన్నమయ్య గృహాన్ని, ఆంజనేయస్వామి విగ్రహాన్ని, అన్నమయ్య విగ్రహ ప్రాంగణాన్నీ పున:ప్రతిష్ఠ చేయాలని కోరుతూ జైభారత్, అన్నమయ్య గృహ సమితి సంయుక్త అధ్వర్యంలో జరుగుతున్న అన్నమయ్య గృహ సాధన చైతన్య రథయాత్ర నేటి ఉదయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రఖ్యాత దేవాలయం శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవాలయాన్ని చేరుకుంది.

రెండు తెలుగు రాష్ట్రాల్లో, జైభారత్ కార్యకర్తలు,అన్నమయ్య భక్తులు అన్నమయ్య జయంతి నుంచి వినాయక చతుర్థి నాటికి సేకరించిన 11,50,000 సంతకాలతో కూడిన అన్నమయ్య గృహ సాధన చైతన్య రథయాత్ర అక్టోబర్ తారీకున అంతర్వేదిలో ప్రారంభమైన విషయం తెలిసిందే.

శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి ఆలయ సిబ్బంది, జానపద వృత్తి కళాకారుల సంఘం, కోవిదా సహృదయ ఫౌండేషన్ సభ్యులు వెంకట్ రెడ్డి, జైభారత్ జైహెూ సభ్యులు అన్నమయ్య గృహ సాధన సమితి జాతీయ అధ్యక్షులు శ్రీ విజయ శంకర స్వామికి పుష్పాంజలి తో స్వాగతం పలికారు.



ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అన్నమయ్య గృహ సాధన సమితి జాతీయ అధ్యక్షులు శ్రీ విజయ శంకర స్వామి మాట్లాడుతూ 2003లో తిరుమలకొండపై కూల్చేసిన సమతా ఆధ్యాత్మిక మూర్తి అన్నమయ్య గృహాన్ని, ఆంజనేయ విగ్రహాన్ని యథాస్థానంలో టీటీడీ బోర్డు వెంటనే నిర్మించాలనీ డిమాండ్ చేశారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్నమయ్య గృహాన్ని, ఆంజనేయ విగ్రహాన్ని తిరుమల కొండపై ప్రతిష్టించాలని... అన్నమయ్య గృహ సాధన సమితి, జై భారత్ చేపట్టిన పదకొండు లక్షల సంతకాల సేకరణలో జైభారత్ కార్యకర్తల కృషి అపూర్వం అని అన్నారు.

తిరుమల కొండపై అన్నమయ్య గృహాన్ని, ఆంజనేయ విగ్రహాన్ని ప్రతిష్ఠించే వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్నమయ్య గృహ సాధన సమితి ఉద్యమాన్ని గ్రామగ్రామాన తీసుకెళ్లేందుకు అన్నమయ్య గృహ సాధన సమితి సిద్ధంగా ఉందని అన్నమయ్య గృహ సాధన సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి దున్న లక్ష్మేశ్వర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జైభారత్ జాతీయ కార్యదర్శి సత్యనారాయణ గోల, జైభారత్ బిసి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకన్న, జైభారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శి ఇమ్మయ్య, జైభారత్ రాష్ట్ర నాయకులు రాఘవ దాస్, జైహెూ జిల్లా అధ్యక్షులు కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 3 నుండి 7 వరకు ఏపీపీఎస్సీ పరీక్షలు



**విజయనగరం:** జిల్లాలో రెండు కేంద్రాల్లో నవంబర్ 3 నుండి 7 వరకు ఏపీపీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి గణపతి రావు తెలిపారు. డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్, అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 5వ తేదీన జరిగే హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్ష ఉదయం ఒక్క పూట జరుగుతుందని, మిగిలిన పరీక్షలు రెండు షిఫ్ట్ లలో జరుగుతాయని తెలిపారు. ఉదయం షిఫ్ట్ 9.30 నుండి 12 వరకు, మధ్యాహ్నం షిఫ్ట్ 2.30 నుండి 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు.

ఈ పరీక్షలు విజయనగరం లో సత్య ఇంజనీరింగ్ కాలేజ్, బొబ్బిలి లో గల స్వామి వివేకానంద ఇంజనీరింగ్ కాలేజీలు కేంద్రాలు గా జరుగుతాయన్నారు. ఏర్పాట్ల పై డి.ఆర్.ఓ సమీక్షిస్తూ అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదయినా ఐ.డి ప్రూఫ్ తీసుకురావాల్సి ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల్లోనికి అభ్యర్థులు గానీ, ఇన్విజిలెటర్లు గానీ ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరని స్పష్టం చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా, మెడికల్ కాంప్, పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఉండాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా సంబంధిత అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు. సందేహాలకు ఏపీపీఎస్సీ ప్రతినిధులు శేఖర్ 9963763680, నగభూషణం 8008165065 నెంబర్లకు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ ప్రతినిధులు, పోలీస్, విద్యుత్, రెవిన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్.ఎస్.పి పోర్టల్ లో నమోదుకు గడువు పెంపు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఎన్.ఎస్.పి పోర్టల్ లో నమోదు గడువు పెంచినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డా.ఎస్.డి.వి.రమణ తెలిపారు. నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్.ఎం.ఎం.ఎస్) కు ఎంపికైన విద్యార్థులు ఈ నెల 15వ తేదీ వరకు ఎన్.ఎస్.పి పోర్టల్ లో నమోదు చేసుకోవచ్చునని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. ఈ మేరకు మంగళ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ఎన్.ఎం.ఎం.ఎస్ కు ఎంపికై ఇప్పటి వరకూ పోర్టల్ లో నమోదు చేయని విద్యార్థులు 15వ తేదీ లోగా నమోదు చేయుటకు గడువు పెంచారని ఆయన తెలిపారు. ఎన్.ఎస్.పి పోర్టల్ లో నమోదు కాని విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు కాదని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు, సంబందిత ప్రధానోపాధ్యాయులు గమనించి ఎన్.ఎస్.పి పోర్టల్ లో చేయాలని ఆయన కోరారు.

# ట్రాన్స్ జెండర్లు పథకాలు సద్వినియోగం చేసుకోవాలి




**పార్వతీపురం, పాలకొండ, (విశాఖ సమాచారమ్):** ట్రాన్స్ జెండర్లు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని వికలాంగులు, హిజ్రాల శాఖ సహాయ సంచాలకులు ఎం. కిరణ్ కుమార్ అన్నారు. పాలకొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో బుధవారం పాలకొండ నియోజకవర్గం ట్రాన్స్‌జెండర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు. సమస్యలపై సమీక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి వివరించారు. ట్రాన్స్‌జెండర్లు తమ గ్రూపునకు వ్యక్తిగతంగా లక్ష రూపాయలు వరకు రుణాలు మంజూరు చేయాలని, సింగిల్ రేషన్ కార్డులు, గృహనిర్మాణ పథకం మంజూరు చేయాలని, సచివాలయంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరగా సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారం చేస్తామని చెప్పారు. ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వం పింఛనుతో సహా పలు ప్రయోజనాలు చేకూర్చుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పాలకొండ తిరుమలరావు, బెజ్జిపురం ఎన్జీఓ కో ఆర్డినేటర్ వెంకటరావు, ట్రాన్స్ జెండర్ నాయకులు అప్పారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఓటర్లుగా నమోదు కావాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పట్టభద్రులు ఓటర్లుగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కోరారు. ఈ మేరకు మంగళ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2019 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసుకున్న పట్టభద్రులు ఓటరుగా నమోదు కావచ్చని చెప్పారు. జిల్లాలో డిగ్రీ పూర్తి చేసుకుని ఉన్న స్టూడెంట్లు, ప్రైవేటు ఉద్యోగస్తులు, వ్యవసాయదారులు, కార్మికులు, పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అందరూ ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకోవడం హక్కు మాత్రమే కాదు బాధ్యత కూడా అన్నారు. ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటర్ రిజిస్ట్రేషన్ ని పూర్తి చేసుకొవాలని విజ్ఞప్తి చేశారు.వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ ని పూర్తి చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్ కు క్రింద డాక్యుమెంట్లు అవసరమని చెప్పారు. డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్ అర్జీ దారు ఫోటో ఓటర్ ఐడి మరియు ఆధార్ నెంబరఓటర్ డిజిగ్నేటెడ్ అధికారులుగా ఉన్న సంబంధిత ఎంపీడీవో మరియు మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాల్సిందిగా ఆయన చెప్పారు. గ్రామస్థాయిలో సచివాలయ బిఎల్వోలు, మండల స్థాయిలో ఎమ్మార్వో, ఎంపీడీవోలు అదేవిధంగా మున్సిపల్ కమిషనర్లు ఓటర్ నమోదు చేసుకునేటట్లు పర్యవేక్షించాల్సిందిగా సూచించారు.

# వంటింటి వ్యర్థాలతోహెూమ్ కంపోస్ట్ తయారీ విధానంపై అవగాహన



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** వంటింటి వ్యర్థాలతో హెూమ్ కంపోస్ట్ తయారు చేసుకోవచ్చని పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ రామప్ప నాయుడు అన్నారు. బుధవారం తమ అపార్ట్మెంట్లో ఉన్నటువంటి చుట్టుపక్కల కుటుంబ సభ్యులకు వంటింట్లో వ్యర్థాలతో ఎరువులు తయారు చేసే విధానాన్ని వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనో రోజు వాడుకునే వంటింటి సరుకులను పారేసిన టీ పొడి, ఉల్లిపాయలు పొట్టు, కూరగాయల తొక్కలో తదితర వాటితో ఎరువులను తయారుచేసి వారి వారి ఇంట్లో వేసుకునే పూల మొక్కలకు, కూరగాయ మొక్కలకు ఎరువుగా వాడుకోవచ్చు అన్నారు. అయితే పొడి చెత్త తడి చెత్త వేరు చేసి విడివిడిగా సేంద్రీయ ఎరువులను తయారు చేసుకోవచ్చన్నారు దీనివల్ల ఎటువంటి చెత్త కూడా బయట పారవేయవలసిన అవసరం కూడా లేకుండా ఉపయోగించుకోవచ్చు అన్నారు. తద్వారా నగరంలో పొల్యూషన్ కూడా తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, అపార్ట్మెంట్ రాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనందమే జీవిత మకరందం

ఎవరో ఆ పాలకొల్లు ఆడ పడచు
జ్ఞాపకాల తేనెటీగలు (లేక)అమెరికా మోజు!

మా మనవరాలు పదేళ్ళ తర్వాత అమెరికానుంచి ఇండియా వస్తోంది. ఇంక మా అమ్మాయి, అల్లుళ్ళ హడావిడి ఇంతా అంతా కాదు.

ఇవాంకా ట్రంపు వచ్చినప్పుడు మన హైద్రాబాద్ చేసినంత హడావుడి పడిపోతున్నారు ! ఇంటికి రంగులు వేయించేశారు ! ఇంట్లో ఎప్పణ్ణించో వాడుతున్న సామాన్లన్నీ మార్చేశారు !

వీళ్ళు - వాళ్ళు రోజూ వీడియో కాల్స్‌లో మాట్టాడుకుంటూనే వుంటారు, పిల్లల్నీ, ఇల్లూ వాకిళ్ళు , కొత్తగా కొనుక్కున్న వస్తువులు, రోజూ ఒండుకునే కూర దగ్గిర్నుంచీ వాళ్ళ ముద్దుల కుక్కపిల్ల దాకా అన్నిటినీ చూస్తూనే వుంటారు.

వీళ్ళు నాలుగైదుసార్లు అమెరికా వెళ్ళొచ్చారు కూడాను. ఇన్నేళ్ళుగా హైద్రాబాద్ లో వున్నా, చార్మినారూ, గోల్కొండా చూళ్ళేదు కానీ, అమెరికాలో వున్న నదులు, పర్వతాలు, జలపాతాలు, పార్కులు, వీళ్ళకి కొట్టినపిండి అయిపోయాయి !

మణిపూరు, మేఘాలయ, ఎక్కడున్నాయో తెలీదు కానీ, ఒహాయో, సియాటిల్లు వీళ్ళకి బాగా తెలుసు !

చిక్కడపల్లి వేంకటేశ్వరుణ్ణి చూళ్ళేదు కానీ, పిట్స్ బర్గ్ దేవుడు సుపరిచితమే !

వాళ్ళు తిరిగిన రాష్ట్రాలన్నీ వీళ్ళనీ తిప్పేశారు , అన్నీ చూపించారు.

ఎటొచ్చీ వైట్ హౌసు బయట్నించి చూసినపుడు, లోపలున్న ట్రంప్ ని చూళ్ళేదని బాధపడిపోతుంటుంది, మా అమ్మాయి !

వీళ్ళు అమెరికా వెళ్ళే ముందు ప్రతిసారీ ఏవేవో కొనేస్తారు, వాళ్ళకిష్టమైనవన్నీ పురమాయించి, తెప్పించి, కుట్టించి, ఒండించి, 'ఎన్నారై ప్యాకింగులు' (ఇదో కొత్త మాట పుట్టుకొచ్చింది) చేయించి,

నాలుగు డకోటా పెట్టిలు నిండిపోగా, తూనికలు - కొలతలు చేశాక, కొన్ని తీసేసి, కొన్ని పెట్టి, ఆఖరి నిమిషం దాకా హడావిడే...హడావుడి !

అర్ధరాత్రి పూట పెద్ద క్యాబ్ చేయించుకుని, ఎగిరిపోతుంటారు. ఇంటి కాపలాకి మేం వున్నాంగా !

ఆర్నెల్ల తరవాత, ఇక్కడ దొరకనివన్నీ అక్కణ్ణించి మోసుకొచ్చి, రాగానే మూటలు విప్పి, ఎవరెవరికి ఏమేమి తెచ్చారో చూపిస్తూ, పంచిపెట్టడం పెద్ద ఆనందకర ప్రహసనం !

నా పడక్కుర్చీలో కూచుని, అవన్నీ చూస్తూ ఆనందించడం నాకు చాలా ఇష్టం.

వాళ్ళు అక్కణ్ణించి అందరికోసం తెచ్చిన వింత వింత వస్తువులు, సెంట్లు, బట్టలు, మెత్తటి స్వెట్టర్లు, పెద్ద పెద్ద రగ్గులు, విటమిన్ మాత్రలు చూపిస్తుంటే, వీళ్ళ మొహాల్లో వచ్చే వింత వెలుగు చూడ్డం చాలా బాగుంటుంది.

ఇప్పుడిలాంటివన్నీ "ఇంటింటి రామాయణం" అయిపోయాయిగానీ... మా రోజుల్లో మేము చేసిన పుట్టింటి ప్రయాణాలు, ఆనాటి ఆప్యాయతలు, ప్రేమలు, ఇంకా కళ్ళముందే మెదులుతుంటాయి !

అదొక మధురానుభూతుల తేనెపట్టు ! ఏ తెల్లారుకట్లో మెలకువొస్తే, మనసు ఆ తేనెతుట్టని కదిలిస్తూనే ఉంటుంది. ఆ తేనెటీగలు మీద వాలి, తియ్యటి తేనెను చిలకరిస్తాయి కానీ, అస్సలు కుట్టవు !

ఇప్పుడు ఈతరం వాళ్ళకున్న డబ్బు, దస్కం, బ్యాంకు బేలన్సులు, క్రెడిట్ కార్డులు, ఇరవై రకాల నగలు, లెక్కలేనన్ని బట్టలు, రెండు - మూడు కార్లు చూస్తుంటే ఆనందంగా ఉంటుంది.

మా అమ్మా నాన్నలకంటే మేము, మాకంటే మా పిల్లలు, వాళ్ళకంటే వాళ్ళ పిల్లలు ఆర్థికంగా, సామాజికపరంగా ఎదగడం ఆనందమేగా !

మా చిన్నతనంలో మా తల్లితండ్రులు సామాన్య మధ్యతరగతి వాళ్ళు. మేము ముచ్చటగా ముగ్గురప్పచెల్లెళ్ళం, ముగ్గురన్నదమ్ములం... మా అమ్మా నాన్నల ప్రేమానురాగాలతో పెరిగి పెద్దయ్యాం.

మా పుట్టిల్లు పాలకొల్లులో ఒక ఆరుగదుల పెంకుటిల్లు, పెద్ద దొడ్డి, చెట్లు - చేమలు చెప్పనే అఖ్ఖర్లేదు. మట్టిల్లు ! అయితే ఏం, నైనిటాల్ కి నాలుగో ఇల్లు, స్వర్గానికి పక్కిల్లే !

మా నాన్న ఎలిమెంటరీ స్కూలు టీచరుగా పనిచేస్తూ, ట్యూషన్లు చెప్పుకుంటూ, మా ఆరుగుర్నీ కనీ, పెంచి, పెద్దచేసి, పెళ్ళిళ్ళు కూడా చెయ్యడానికి వాళ్ళ ఆదాయాలు ఎలా సరిపోయేవనేది, నాకు ఎప్పటికీ అంతుపట్టని భేతాళ ప్రశ్నే !

మా చిన్నతనం అంతా ఎంతో సందడిగా, ఆనందంగా గడిచిపోయింది.

పెద్దాళ్ళు ఏం ఇబ్బందులు పడ్డారో, ఎన్ని అప్పులు చేశారో మాకు తెలీదు కానీ, ఎప్పుడూ ఏలోటూ రాకుండా పెంచారు.

పుట్టిన్రోజులు, పండగలు, కొత్తబట్టలు, అన్ని రకాల పిండివంటలతో ఆనందంగా గడిచిపోయాయి.

దానికి తోడు, నిత్యం అతిధులు, అభ్యాగతులు ఇంట్లో ఉంటూనే ఉండేవారు.

ఇంతమందికి తిండికి, మర్యాదలకు ఏలోటూ వచ్చేది కాదు.

అన్ని కాలాల్లో వచ్చే పళ్ళు, కూరలు, పరిమితి లేకుండా, ఇంతమందీ బొక్కేస్తూనే ఉండేవాళ్ళం.

మా పెళ్ళిళ్ళు కూడా, మా నాన్న మంచి సంబంధాలు చూసి, బాగా చేశారని చెప్పుకునేవారు.

ఇప్పుడు మావారు పెద్ద ఉజ్జోగం చేసి, ఉన్న ఇద్దరు పిల్లలకీ చదువులు పెళ్ళిళ్ళు చెయ్యడం పెద్ద కష్టం ఏమీ కాదనిపిస్తుంది.

ఇంక తరవాత తరం వాళ్ళ గురించి చెప్పేదేముంది ?

అసలు మా అమ్మా నాన్నలతో ఎవరినీ పోల్చలేం అనిపిస్తుంది.

నా ఎనిమిదో పుట్టిన్రోజుకి పట్టు పరికిణీ కుట్టించమని మా అమ్మని పీకి పాకం పట్టేసి, చివరికి సాధించినప్పుడు ఏమీ తెలియని ఆ వయసులో ఎంత ఆనందించానో....

అప్పుడు మా నాన్న చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, మా నాయనమ్మ వైద్యానికి చాలా ఖర్చయిందని, తరవాత ఎప్పుడో మా అమ్మ చెబితే, నామీద నాకే అసహ్యం వేసింది.

"నన్ను గట్టిగా కొట్టి, పరికిణీ లేదు, ఏమీ లేదు, నోరు మూసుకో" అని ఎందుకు నా నోరు మూయించలేదని మా అమ్మని అడిగితే,

"మీ నాన్నకి ఆడపిల్లలమీద అంత ప్రేమమ్మా, ఏదీ కాదనలేరు. చివరికి బట్టలకొట్టు షావుకారు దగ్గిర అరువు తీసుకుని, వాళ్ళబ్బాయి ట్యూషనుడబ్బులకి సరిపెట్టారు !" అని చెబితే, ఆరోజు నాకు గుండెలు పిండేసినట్టయిపోయింది !

ఆ సంఘటన తల్చుకుంటే ఇప్పటికీ మనసు ఏదోలా అయిపోతుంది.

వాళ్ళకి ఎన్ని రకాల అవసరాలున్నా, "మాకు ఇది కావాలి, ఇలా చెయ్యండి" అని వాళ్ళు అడగలేదేంటి ?

పైగా, "మాకేమీ వద్దు, మీరు... మీకు, మీ పిల్లలకీ చూసుకోండి, చాలా అవసరాలుంటాయి" అనేవారు ! మాకు తోచిన విధంగా వాళ్ళకోసం కొన్ని కొన్నా, చేసినా, మాకు తృప్తిగా లేదు. ఇప్పుడు కనక మా అమ్మా నాన్నా బతికుంటే, వాళ్ళకి ఎన్నో కొనిపెట్టేసి, పుణ్యక్షేత్రాలన్నీ విమానాల్లో తిప్పేసి, చూపించాలన్నంత ఆవేశం వచ్చేస్తుంది.

మా అమ్మకి అప్పుడప్పుడు, ఏదో ఒక సందర్భంగా నాలుగు చీరలు కొన్నాను కానీ, మా నాన్నకి ఒక్క జేబు రుమాలు అయినా ఎందుకు కొనలేదా అని బాధ వచ్చేస్తుంటుంది !

మా అమ్మా నాన్నలు చిరునవ్వులు చిందిస్తూ, నా సెల్ ఫోనులో కనిపిస్తూనే వుంటారు, వాళ్ళ దీవెనలతో వాళ్ళ పిల్లలం అందరం జీవితంలో పైకి వచ్చాం.

మేము, మా పిల్లలు, మా మనవలూ కల్లో కూడా ఊహించని అభివృద్ధి సాధించాం కానీ, వాళ్ళు మాత్రం మధ్య తరగతి జీవితాలే గడిపి, వాళ్ళు బావున్నంత కాలం, అందర్నీ ఆదరిస్తూనే, మాకు పుట్టింటి ప్రేమాను రాగాలు పంచుతూనే వెళ్ళిపోయిన ధన్యులు !

మాకు మాత్రం వాళ్ళకి చెయ్యవలసినంత చెయ్యలేకపోయామనే అపరాధభావం ఎప్పటికీ పోదు !

ఇద్దరు పిల్లలతో, నరసాపురం బొగ్గింజను పాసింజర్ రైల్లో వెళ్ళినప్పుడు, మా పాలకొల్లు స్టేషను వస్తోందంటే, అన్ని గంటలు చేసిన ప్రయాణ బడలిక ఏమైపోయేదో !

మా ప్రయాణానికి పది రోజులు ముందే ఈయన కార్డుముక్క రాసి పడేసేవారు.

రైలుని ఎప్పుడైనా ఔటర్లో ఆపేస్తే, వెంఠనే అక్కడే దిగిపోయి, నడిచి వెళ్ళిపోవాలనిపించేది ! పుట్టింటి మహత్యం అలాంటిది కాబోలు !

"పాలకొల్లు" అనే బోర్డు కనబడితేనే... ఏదో పులకింత ! అందరికీ అలాగే ఉంటుందో, మరి నాకే ఉంటుందో తెలీదు.

మా అన్నయ్య స్టేషన్ లో అన్ని పెట్టెలూ వెతుక్కుంటూ వచ్చి, ముందు పిల్లల్ని, తరవాత నా ట్రంకు పెట్టినీ దింపి, "రావే, అమ్మాయ్ " అనే మాట, ఇప్పటికీ నా చెవుల్లో మారుమోగుతూనే ఉంటుంది.

వాడికి నేనన్నా, మా పిల్లలన్నా, ఎంత ప్రేమో ! అసలు అలాంటి ప్రేమలు చూపించేవాళ్ళు ఉండడమే అదృష్టం.

అలాంటి ప్రేమాభిమానాలు ఉన్నచోట మనలో మంచి మంచి హార్మోన్లు ఉత్పత్తి అయి, ఆరోగ్యాన్నిస్తాయని ఎక్కడో చదివాను.

నా ట్రంకు పెట్టి నెత్తిమీద పెట్టుకుని, మా అమ్మాయి చెయ్యి పట్టుకుని ముందు వాడు నడుస్తుంటే, వెనకాల మా చంటాణ్ణి ఎత్తుకుని నడుస్తున్న నాకు, తెలియని ఆనందం, గర్వం వచ్చేవి. రిక్షా మాట్లాడి రడీగా వుంచేవాడు. మా పిల్లలకి రిక్షా ఎక్కడం ఎంత సరదానో ! ఆ రిక్షా అతను నెమ్మదిగా తొక్కుతుంటే, ప్రయాణం ఎప్పటికీ తెమలనట్టు ఉండేది.

దూరంనుంచి మా పుట్టింటి పెంకుటిల్లు, వీధివైపున్న రెండు కొబ్బరి చెట్లు, ఒక బాదంచెట్టు, మందార పువ్వులు మాకు స్వాగతం పలుకుతున్నట్టు అనిపించేది.

ఇప్పుడందరూ " సెంటిమెంటల్ ఫూల్స్ " అని పేరెట్టారు కానీ, మేము అదే ! ఇంక మా అమ్మా- నాన్నల్ని పట్టేసుకున్నప్పుడు వచ్చిన ఆనంద బాష్పాల్ని ఇప్పటికీ దాచుకున్నాను.

మా అమ్మ నాకిష్టమైన ములక్కాళ్ళ కూర, మజ్జిగపులుసు, చేసి ఉంచేది. పిల్లలకోసం పిండివంటలు సరే సరి !

మా వదిన.. మాకు వదిన కాదు... మా పెద్దక్కకంటే ఎక్కువగా వుండేది. 'మేమెంత అదృష్టవంతులం' అనిపించేది.

ఆ అనుభూతులు, ఆనందాలు, అప్పటి నవరసభరితమైన బ్లాక్ అండ్ వైట్ సినిమాల్లాగ, మనసులోనే పదిలంగా దాచుకుంటుంటే, మనసు తేలిపోతుంటుంది.

ఆరోజులు మళ్ళీ రావని తెలుసు... కానీ, అలనాటి జ్ఞాపకాల తేనెటీగలు ఆ మకరందాన్ని అందిస్తూనే వుంటాయి.

"ఆనందమె జీవిత మకరందం"

# రైతు మహాప్రదర్శన జయప్రదం చేయండి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రైతు పంటలకు మద్దతు ధర ఇవ్వాలని, సాగునీటి వనరులు మెరుగుపరచాలని, జిల్లా రైతుల సమస్యలు పరిష్కరించాలని పార్వతీపురంలో నవంబర్ 10న జరిగే రైతు మహాప్రదర్శనలో జిల్లా రైతులు, గిరిజనులు పాల్గొని జయప్రదం చేయాలని ఆం.ప్ర రైతు, గిరిజన సంఘాల నాయకులు అన్నారు. బుధవారం ఆయా సంఘాల నాయకులు పార్వతీపురం సుందరయ్యభవనంలో గోడ పత్రికలను ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శ రెడ్డి లక్ష్మంనాయుడు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కడ్రక రామస్వామి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని, దానిలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక నిర్ణయాలు అమలు చేస్తున్నాయని ఈ విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. విద్యుత్ సవరణ చట్టంతో మోటార్లకు మీటర్ల బిగిస్తున్నారని, స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయడం లేదని మండి పడ్డారు. రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని, రైతులు పంటలు పండించలేని పరిస్థితి వచ్చిందని, వాణిజ్య, ఉద్యాన పంటల వైపు రైతులు మరలుతున్నా, చీడ, పీడలు ఎరువుల, పురుగుల మందు ధరల భారంతో రైతులు వ్యవసాయాన్ని వదులుకోవాల్సి వస్తుందని అన్నారు. రైతు సమస్యలపైన రాబోయే కాలంలో వ్యవసాయం గిట్టుబాటు కోసం, వ్యవసాయం, పంటల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

దేశానికి అన్నం పెట్టే రైతులు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని, ఈ వ్యవసాయ రంగ సంక్షోభానికి ప్రధాన కారణం కేంద్రంలో బీజేపీ అవలంబిస్తున్న విధానాలేనని ఈ విధానాలకు వ్యతిరేకంగా రైతుల ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని రైతులకు పిలుపునిచ్చారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కూడా కేంద్రంలో బీజేపీ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను బలపరచటం సరైన విధానం కాదు. ఇప్పటికైనా రైతు సమస్యలపై చిత్తశుద్ధితో రాష్ట్రం ఆలోచించాలని. నూతన వ్యవసాయ చట్టాలను పూర్తిగా రద్దుచేయాలని. కనీస మద్దతు ధర ప్రకటించాలని, వ్యవసాయ మోటార్లకు మీటర్ల పెట్టే ఆలోచన విరమించుకోవాలని, రైతులు పండించే ధాన్యం మొక్కజొన్న పత్తి జీడి చెరకు పంటలను పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని. లేనియెడల ఢిల్లీలో రైతులు చేసిన పోరాట స్ఫూర్తితో రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా కూడా రైతు ఉద్యమాలను ఉధృతం చేపడతామని హెచ్చరించారు. వ్యవసాయ రంగంలో పెను మార్పులు వస్తున్నాయని, రైతులు తమ మెరుగైన ఆదాయం పొందేందుకు వాణిజ్య, ఉద్యానవన పంటల వైపు మళ్ళారు. ప్రస్తుతం పామోయిల్, అరటి, వాకా, కోక్, డ్రాగన్ ఫ్రూట్ వంటి, పంటలకు అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ ఉన్నందున ఈ పంటలు వేసిన రైతులు ఆర్థికంగా లాభం లేదు. దివాలా తీసుకున్నారు . కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, వివిధ రాజకీయ పార్టీలన్నీ కూడా రైతు సమస్యలపై చర్చించి తమ విధానాలను రూపొందించాలని అవిందంగా ప్రభుత్వం,రాజకీయ పార్టీలపై ఒత్తిడి తెచ్చేలా రైతులు ఉద్యమించాలని అన్నారు. జిల్లా లోని రైతులు క్రింది డిమాండ్ల పరిష్కారంకి 2022 నవంబర్ 10న ఉద.10గం.పార్వతీపురం పాత బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు జరిగే మహా ప్రదర్శనలో రైతులంతా పాల్గొవాలని అన్నారు.

అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు బంటు దాసు మాట్లాడుతూ చెరకు రైతుల బకాయిలు 3 కోట్లు చెల్లించి ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం నడపాలని, జంఝావతి ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిర్మించాలని, కేరళ ప్రభుత్వం వలే క్వింటాల్ ధాన్యానికి 2800 రూపాయలతో ప్రభుత్వమే ధాన్యం కొనాలని, పెద్ద గెడ్డ ఎడమ కాలువ నిర్మాణ పనులు చేపట్టాలని. గుమ్మిగెడ్డ, అడ్డారు గెడ్డ, రాళ్ళ గెడ్డ తదితర రిజర్వేయర్లు నిర్మించాలని. వెంగలరాయ, వట్టిగెడ్డ,వరహాల గెడ్డ రిజర్వాయర్లలో సిల్టు తొలగించి నీరు నిల్వ, కాలువల సామర్థ్యం పెంచాలని. వెంగళరాయ, పెద్ద గడ్డ జంఝావతి కాలువలుకి సిమెంట్ లైనింగ్ వెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కరణం రవీంద్ర మరియు వి. చిన్నంనాయుడు, వెంకటరమణ పాల్గొన్నారు.

# ఇవిఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్



**విజయనగరం:** ఇవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి బుధవారం తనిఖీ చేశారు. షట్టర్లకు వేసిన, తాళాలను, సీళ్లను పరిశీలించారు. అక్కడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.

**ఓటర్ల నమోదును వేగవంతం చేయాలి**

ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి, ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని నెల్లిమర్ల తాశీల్దార్ కెవి రమణరాజును, మున్సిపల్ కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఇవిఎం గోదాముల తనిఖీ అనంతరం వీరితో కలెక్టర్ మాట్లాడారు. వ్యక్తులనే కాకుండా, మిమ్స్ లాంటి సంస్థల్లో ఉన్న పట్టభద్రులందరినీ చైతన్య పరిచి, ఓటర్ల నమోదు చేయించాలని సూచించారు.

తనిఖీల్లో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఎంపిడిఓ జి.గిరిబాల, ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ మహేష్, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణ గ్రంథము)

(నిన్నటి తరువాయి)

అబ్బాయీ! దేనినైతే 'సర్వజ్ఞం పరేశం సంపూర్ణ శక్తిమంతం' గా, వేదాలు కీర్తిస్తున్నాయో - ఆ బ్రహ్మ 'నేనే'నని గుర్తించు. ఏదీ తెలుసుకుంటే అన్నీ తెలిసిపోతాయో అదే ఆత్మ. అదే నువ్వు. అదే నేను. 'తదనుప్రవిశ్య' ఇత్యాది వాక్యాల చేత జీవాత్మరూపాన జగత్ప్రవేశమూ - ప్రవేశిత జీవులను గురించిన నియంతృత్వము - కర్మ ఫలప్రదత్వమూ - సర్వజీవ కారణ కర్తృత్వమూ - దేనికైతే చెప్పబడుతూ వుందో - అదో 'బ్రహ్మ'గా తెలుసుకో. 'తత్వమసి' తత్ అంటే బ్రహ్మ, లేదా ఆత్మ త్వం అంటే నువ్వే - అనగా - నువ్వే - అనగా పరబ్రహ్మమని అర్థం. ఓ జిజ్ఞాసూ! అద్వయానంద పరమాత్మయే ప్రత్యగాత్మ. ఈ ప్రత్యగాత్మే ఆ పరమాత్మ - ఈ ప్రకారమైన తాదాత్మ్యత ఏనాడు సిద్ధిస్తుందో - అప్పుడు మాత్రమే 'తత్' శబ్దార్థం తనేననీ, 'త్వం' శబ్దము సాధనమే గాని ఇతరం గాదనీ తేలిపోతుంది. నీకు మరింత స్పష్టముగా అర్థమవడం కోసం చెబుతున్నాను విను. తత్త్వమసి తత్‌త్వంఅసి. ఈ వాక్యానికి తాదాత్మ్యము అనే చెప్పాలి. వాక్యార్థాలైన కించిజ్ఞత్వ, సర్వజ్ఞతా విశిష్టులైన జీవేశ్వరులను ప్రక్కన బెట్టి లక్ష్యార్థాలైన ఆత్మలనే గ్రహించినట్లయితే 'తాదాత్మ్యము' సిద్ధిస్తుంది. (ముఖ్యార్థ వేధా శంక కలిగితే లక్షణావృత్తి నాశ్రయించాలి. అందులో 'భాగ లక్షణ' అనే దాని వలన ఇది సాధింపబడుతూ వుంది (ఉదా? సోరియం దేవదత్తః ఆత్మసంపన్నః). 'అహం బ్రహ్మాస్మి' అనే వాక్యార్థబోధ స్థిరపడే వరకూ కూడా శమ దమాది సాధన సంపత్తితో - శ్రవణమనదికాలను ఆచరించాలి. ఎప్పుడైతే శ్రుతివల్లనో, గురు కటాక్షము వల్లతో తాదాత్మ్యబోధ స్థిరపడుతుందో, అప్పుడే వర్తమాన పంపార లంపటము దానికదే పుటుక్కున తెగిపోతుంది. అయినా కొంత కాలము ప్రారబ్ధకర్మ పీడిస్తూనే వుంటుంది. అది కూడా క్షయమవడంతో పునరావృత్తి రహితమైన స్థాయిని చేరతాము. దానినే ముక్తి - మోక్షము అంటారు. అందువల్ల, ముందుగా చిత్తశుద్ధి కోసం కర్మిష్ఠులుగా వుండి, తత్ఫలాన్ని దైవార్పణము చేస్తూండడం వలన - ప్రారబ్ధాన్ననుసరించి ఆ జన్మలోనే గాని, లేదా ప్రారబ్ధ కర్మ ఫలము అధికమైతే - మరుజన్మలోనైనా వివిధ మోక్షవిద్యాభ్యాసపరులై, జ్ఞానులై, కర్మబంధాల్ని తెంచుకుని ముక్తులవుతారు - 'నాయనా! బంధించేవి - ఫలవాంఛిత కర్మలు. ముక్తినిచ్చేవి - ఫలపరిత్యాగకర్మలు' అని ఆపాడు అంగీరసుడు.

**సప్తదశాధ్యాయ స్సమాప్తః**

**(పదునేడవ అధ్యాయము) అష్టాదశాధ్యాయము**

అంగీరసుడు చెప్పింది వినిన ఉద్ధూత పురుషుడు కర్మయోగాన్ని గురించి ప్రశ్నించడంతో అంగీరసుడిలా చెబుతున్నాడు: చక్కటి విషయాన్ని అడిగావు. శ్రద్ధగా విను. సుఖ దుఃఖాది ద్వంద్వాలన్నీ దేహానికేగాని, తదతీతమైన ఆత్మకు లేవు. ఎవడైతే ఆత్మానాత్మ సంశయగ్రస్తుడో వాడు మాత్రమే కర్మలను చేసి, తద్వారా చిత్తశుద్ధిని పొందిన వాడై ఆత్మజ్ఞాని కావాలి. దేహధారియైన వాడు తన వర్ణాశ్రమ విద్యుక్తాలయిన స్నానశౌచాదిక కర్మలను తప్పనిసరిగా చేసి తీరాలి.

**శ్లో॥ స్నానేన రహిత కర్మ హస్తిభుక్త కపిత్థవత్**
**ప్రాతః స్నానం ద్విజాతీనాం శాస్త్రం చ శ్రుతిచోదితమ్ ॥**

స్నానము చేయకుండా చేసే ఏ కర్మ ఐనా సరే ఏనుగు తినిన వెలగపండులా నిష్ఫలమే అవుతుంది. అందునా - బ్రాహ్మణులకు ప్రాతః స్నానము వేదోక్తమై వుంది.. ప్రతి రోజునా ప్రాతః స్నానం చెయ్యలేని వాళ్లు సూర్యసంచారము కల తులా-కార్తీక మకర-మాఘ మేష-వైశాఖాలలోనైనా చెయ్యాలి. జీవితంలో ఈ మూడు మాసాలైనా ప్రాతః స్నానాలు చేసే వాడు సరాసరి వైకుంఠాన్నే పొందుతాడు. చాతుర్మాస్యాది పుణ్యకాలాలలోగాని, చంద్ర సూర్యగ్రహణ పర్వాలలో గాని స్నానము చాలా ప్రధానము. గ్రహణాలలో - గ్రహణకాల స్నానమే ముఖ్యము. సర్వకాలముల యందు బ్రాహ్మణులకు పుణ్యకాలాలలో సర్వ ప్రజలకు



స్నాన సంధ్యా, జప, హోమ, సూర్య నమస్కారాలు తప్పనిసరిగా చేయవలసి వున్నాయి. స్నానాన్ని వదలిన వాడు గౌరవ నరకగతుడై పునః కర్మభ్రష్టుడిగా జన్మిస్తాడు. ఓ వివేకవంతుడా! పుణ్యకాలాలన్నింటా సర్వోత్తమమైనది కార్తీకమాసము. వేదాన్ని మించిన శాస్త్రము, గంగను మించిన తీర్థము, భార్యతో సమానమైన సుఖము, ధర్మతుల్యమైన స్నేహము, కంటికంటే వెలుగు లేనట్లుగానే కార్తీకమాసముతో సమానమైన పుణ్యకాలము గాని, కార్తీక దామోదరునికన్నా దైవముగాని లేడని గుర్తించు, కర్మ మర్మాన్ని తెలుసుకుని కార్తీకములో ధర్మాన్ని ఆచరించేవాడు వైకుంఠమును చేరుతాడు. నాయనా! విష్ణువు - లక్ష్మీ సమేతుడై, ఆషాఢ శుక్ల దశమ్యంతంలో పాలసముద్రాన్ని చేరి నిద్రామిషతో శయనిస్తాడు. పునః హరిబోధినీ అనబడే కార్తీకశుక్ల ద్వాదశినాడు. నిదురలేస్తాడు. ఈ నడుమ నాలుగు మాసాలనే చాతుర్మాస్య (వ్రతము) అంటారు. విష్ణువునకు నిద్రాసుఖ ప్రదమైన ఈ నాలుగు నెలలూ కూడా ఎవరైతే హరి ధ్యానమును, పూజలను చేస్తుంటారో వాళ్ల పుణ్యాలు అనంతమై, విష్ణులోకాన్ని పొందుతారు. ఈ విషయమై ఒక పురాణ రహస్యాన్ని చెబుతాను విను. ఒకానొక కృతయుగంలో విష్ణువు లక్ష్మీతో సహా వైకుంఠ సింహాసనాన్ని అలంకరించి వుండగా నారదుడు అక్కడకు వెళ్లి వారికి మొక్కి. 'హే శ్రీహరీ! భూలోకంలో వేదవిధులు అడుగంటాయి. జ్ఞానులు సైతము గ్రామ్యసుఖాలకు లోనై పోతున్నారు. ప్రజలంతా వికర్ములై వున్నారు. వారెలా విముక్తులవుతారో తెలియక నేను దుఃఖితుడనవుతున్నాను' అని విన్నవించాడు. నారదుని మాటలను విశ్వసించిన నారాయణుడు, సతీసమేతుడై, వృద్ధ బ్రాహ్మణ రూపధారియై తీర్థక్షేత్రాదులలోనూ, బ్రాహ్మణ పరిషత్పట్టణాలలోనూ పర్యటించసాగాడు. కొందరు ఆ దంపతులకు అతిథి సత్కారాలు చేశారు. కొందరు హేళన చేశారు. ఇంకొందరు లక్ష్మీనారాయణ ప్రతిమలను పూజిస్తూ వీళ్లను తిరస్కరించారు. కొందరు అభక్ష్యాలను పాపాచరణులనీ చూచిన శ్రీహరి - ప్రజోద్ధరణ చింతనామానసుడై - చతుర్భుజాలతో, కౌస్తుభాది ఆభరణాలతో యధారూపాన్ని పొంది వుండగా - జ్ఞాన సిద్ధుడనే ఋషి తన శిష్యగణ సమేతముగా వచ్చి ఆయనని ఆరాధించాడు. అనేక విధాలుగా స్తుతించాడు.

**ఏవం శ్రీ స్కాంద పురాణాంతర్గత కార్తీక మహాత్మ్యే సప్తదశ, అష్టాదశాధ్యాయౌ, (పదిహేడు పద్దెనిమిదీ అధ్యాయములు) తొమ్మిదవ రోజు (నవమి) నాటి పారాయణము సమాప్తము**

**పదియవ రోజు పారాయణము**

**ఏకోనవింశాధ్యాయము**

జ్ఞానసిద్ధ ఉవాచః వేదవేత్తల చేత - వేదవేద్యునిగానూ, వేదాంత స్థితునిగానూ, రహస్యమైనవానిగానూ, అద్వితీయునిగానూ కీర్తింపబడే వాడా! సూర్యచంద్ర శివబ్రహ్మాదుల చేతా - మహారాజాధి రాజుల చేతా స్తుతింపబడే రమణీయ పాదపద్మాలు గలవాడా! నీకు నమస్కారము. పంచభూతాలూ, సృష్టి సంభూతాలైన సమస్త చరచరాలూ కూడా నీ విభూతులే అయి వున్నాయి. శివ సేవిత చరణా! నువ్వు పరమము కంటేను పరముడవు. నువ్వే సర్వాధికారివి. స్థావర జంగమరూపమైన సమస్త ప్రపంచమూ కూడా - దానికి కారణబీజమైన మాయతో సహా నీయందే ప్రస్ఫుటమవుతోంది. సృష్ట్యాదినీ, మధ్యలోనూ, తదంతమున కూడా ప్రపంచమంతా నువ్వే నిండి వుంటావు. భక్ష్య, భోజ్య, చోష్య, లేహ్య రూప చతుర్విధాన్న రూపుడవూ, యజ్ఞ స్వరూపుడవూ కూడా నీవే. అమృతమయమూ, పరమ సుఖప్రదమూ అయిన నీ సచ్చిదానంద రూప సంస్మరణ మాత్రము చేతనే - ఈ సంసారము సమస్తమూ 'వెన్నెట్లో సముద్రములా' భాసిస్తోంది. హే ఆనందసాగరా! ఈశ్వరా! జ్ఞాన స్వరూపా! సమస్తానికీ ఆధారమూ, సకల పురాణసారమూ కూడా నీవే అయి వున్నావు. ఈ విశ్వము సమస్తము నీ వల్లనే జనించి - తిరిగి నీ యందే లయిస్తూ వుంది. ప్రాణులందరి హృదయాలలోనూ వుండే వాడినీ, ఆత్మవాచ్యుడవూ, అఖిలవంద్యుడవు. మనోవాగ గోచరుడవూ అయిన నువ్వు - కేవలము మాంసమయాలైన భౌతిక నేత్రాలకు కనిపించవు గదా తండ్రీ! ఓ కృష్ణా! ఈశ్వరా! నారాయణా! నీకు నమస్కారము. నీ ఈ దర్శన ఫలముతో నన్ను ధన్యుని చెయ్యి. దయామతివై నన్ను నిత్యమూ పరిపాలించు. జగదేక పూజ్యుడవైన నీకు

మ్రొక్కడం వలన - నా జన్మకు సాఫల్యాన్ని అనుగ్రహించు దాతవు. నేతవు. కృపాసముద్రుడవూ - అయిన నీవు సంసార సాగరములో సంకటాల పాలవుతున్న నన్ను సముద్ధరించు.

హే శుద్ధచరితా! ముకుందా! త్రిలోకనాథా! త్రిలోక వాసీ! అనంతా! ఆదికారణా! పరమాత్మా! పరమహంసపతీ! పూర్ణాత్మా! గుణతీతా! గురూ! దయామయా విష్ణో! నీకు నమస్కారము. నిత్యానంద సుధాబ్ధి వాసీ! స్వర్గాపవర్గ ప్రదా! అభేదా! తేజోమయా! సాధు హృత్పద్మ స్థితా! ఆత్మారామా! దేవదేవేశా! గోవిందా! నీకిదే నమస్కారము. సృష్టి స్థితి లయకరా! వైకుంఠవాసా! బుద్ధిమంతులైన వారు ఏనీ పాదాలయందలి భక్తియనే పడవ చేత సంసార సాగరాన్ని తరించి నీ సారూప్యాన్ని పొందగలుగుతున్నారో, అటు వంటి తేజస్స్వరూపాలైన నీ పాదాలకివే నా ప్రణామాలు. వేదాల చేత గాని, శాస్త్ర తర్క పురాణ నీతి కావ్యాదుల చేతగాని - మానవులు నిన్ను దర్శించలేరు. నీ పాద సేవ, భక్తి అనే అంజనాలను ధరించ గలిగిన వాళ్లు మాత్రమే - నీ రూపాన్ని భావించగలిగి, ఆత్మస్వరూపునిగా గుర్తించి తరించగలుగుతున్నారు. ప్రహ్లాద, ధ్రువ, మార్కండేయ, విభీషణ, ఉద్ధవ, గజేంద్రాది భక్తకోటులను రక్షించిన నీ నామస్మరణ మాత్రము చేతనే సమస్త పాపాలూ నశించి పోతున్నాయి. ఓ కేశవా! నారాయణా! గోవిందా! విష్ణూ! మధుసూదనా! త్రివిక్రమా! వామనా! శ్రీధరా! హృషీకేశా! పద్మనాభా!

దామోదరా! సంకర్షణా! వాసుదేవా! నీకు నమస్కారము. నన్ను రక్షించు.

ఈ విధంగా తెరపిలేని పారవశ్యంతో తనను స్తుతిస్తున్న జ్ఞానసిద్ధుణ్ని చిరునవ్వుతో చూస్తూ 'జ్ఞాన సిద్ధా! నీ స్తోత్రానికి నేను సంతోషభరితుడనయ్యాను. ఏమి వరం కావాలో కోరుకో' అన్నాడు విష్ణుమూర్తి. 'హే జగన్నాథా! నీకు నాయందు అనుగ్రహమే వున్నట్లయితే, నాకు సాలోక్యాన్ని (వైకుంఠం) ప్రసాదించు'మని కోరాడు జ్ఞాన సిద్ధుడు. 'తథాస్తు' అని దీవించి - తారక్ష్య వాహనుడైన శ్రీహరి ఇలా చెప్పసాగాడు. 'జ్ఞానసిద్ధా! నీ కోరిక నెరవేరుతుంది. కాని, అత్యంత దురాత్ములతో నిండిపోతూన్న ఈ నరలోకములో - మహాపాపాత్ములు సైతము సులువుగా తరించే సూత్రాన్ని చెబుతున్నాను విను. సత్పురుషా! నేను ప్రతీ ఆషాఢ శుద్ధ దశమినాడూ, లక్ష్మీసమేతుడనై పాలసముద్రములో పవళించి కార్తీక శుద్ధ ద్వాదశినాడు మేల్కొంటాను. నాకు నిద్రాసుఖాన్నిచ్చే ఈ నాలుగు నెలలూ - ఎవరైతే సద్వ్రతాలను ఆచరిస్తారో, వారు విగతపాపులై నా సాన్నిధ్యాన్ని పొందుతారు. విజ్ఞులూ, వైష్ణవులూ అయిన నీవూ, నీ సహవ్రతులూ కూడా నేను చెప్పిన చాతుర్మాస్య వ్రతాచరణను చేయుడు.

చాతుర్మాస్య వ్రతాచరణ శూన్యులైన వాళ్లు బ్రహ్మహత్యా పాతక ఫలానని పొందుతారని తెలుసుకోండి. నిజానికి నాకు నిద్ర మెలకువ కల - అనే అవస్థాత్రయ మేదీ లేదు. నేను వానికి అతీతుడను. అయినా నా భక్తులను పరీక్షించటానికి నేనలా నిద్రామిషతో జగన్నాటక రంగాన్ని చూస్తూంటానని గుర్తించు. చాతుర్మాస్యాన్నే కాకుండా - నీవు నాపై చేసిన స్తోత్రాన్ని త్రికాలములందూ పఠించే వాళ్లు కూడా తరిస్తారు. వీటిని లోకంలో - ప్రచారం చేసి - లోకోపకారానికి నడుం కట్టు' ఈ విధంగా చెప్పి,

ఆదినారాయణుడు లక్ష్మీసమేతుడై - ఆషాఢశుక్ల దశమినాడు పాలసముద్రాన్ని చేరి శేషతల్పముపై శయనించాడు.

**అంగీరస ఉవాచ:** ఓయీ! నీవడిగిన చాతుర్మాస్య వ్రత మహిమ ఇది. దురాత్ములైనా - పాపులైనా సరే - హరిపరాయణులై ఈ చాతుర్మాస్య వ్రతాచరణ చేసే బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ, శూద్ర, స్త్రీ జాతుల వారందరూ కూడా తరించి తీరుతారు. ఈ వ్రతాన్ని

చేయని వాళ్లు గో గోత్రహత్యా ఫలాన్నీ, కోటిజన్మలు సురాపానము చేసిన పాపాన్నీ పొందుతారు. శ్రద్ధాభక్తులతో ఆచరించే వాళ్లు - వంద యజ్ఞాలు చేసిన ఫలాన్నీ, అంత్యంలో విష్ణులోకాన్నీ పొందుతారు.

**ఏకోన వింశోధ్యాయ స్సమాప్తః**

**(పందొమ్మిదవ అధ్యాయము) వింశాధ్యాయము**

జనకుని కోరిక పై వశిష్ఠుడు - ఇంకా ఇలా చెప్పసాగాడుబీ ఓ మిథిలా రాజ్య ధౌరేయా! ఈ కార్తీక మహాత్మ్యమును గురించి అత్యగస్త్యమునుల నడుమ జరిగిన సంవాదమును తప్పనిసరిగా తెలుసుకోవాలి. ఒకనాడు అత్రిమహాముని, అగస్త్యుని చూసి 'కుంభ సంభవా! లోకత్రయోపకారము కోసము కార్తీక మహాత్మ్య బోధకమైన ఒకానొక హరిగాథను వినిపిస్తాను - విను. వేదముతో సమానమైన శాస్త్రము గాని, ఆరోగ్యానికి యీడైన ఆనందముగాని, హరికి సాటియైన దైవముగాని, కార్తీకముతో సమానమైన నెలకాని లేవయ్యా! కార్తీక స్నాన, దీపదానాలూ, విష్ణ్వర్చనల వలన సమస్త వాంఛలూ సమకూరుతాయి. ముఖ్యముగా కలియుగ ప్రాణులు కేవలము విష్ణుభక్తి వలన మాత్రమే విజయ వివేక విజ్ఞాన యశోధన ప్రతిష్ఠాన సంపత్తులను పొందగలుగుతారు. ఇందుకు సాక్షిభూతముగా పురంజయుని ఇతిహాసాన్ని చెబుతాను.

**పురంజయోపాఖ్యానము:** త్రేతాయుగంలో, సూర్యవంశ క్షత్రియుడైన పురంజయుడనే వాడు అయోధ్యను పరిపాలించేవాడు. సర్వశాస్త్ర విదుడు, ధర్మజ్ఞుడూ అయిన ఆ రాజు - అత్యధికమైన ఐశ్వర్యము కలగడంతో అహంకరించిన వాడై - బ్రాహ్మణ, ద్వేషి, దేవ బ్రాహ్మణ భూహర్త, సత్య శౌచ విహీనుడూ, దుష్టపరాక్రమయుక్తుడూ, దుర్మార్గవర్తనుడూ అయి ప్రవర్తింపసాగాడు. తద్వారా అతని ధర్మబలము నశించడంతో, సామంతులైన కాంభోజ కురుజాదులు అనేక మంది ఏకమై - చతురంగబలాలతో వచ్చి - అయోధ్యను చుట్టి ముట్టడించారు. ఈ వార్త తెలిసిన పురంజయుడు కూడా బలమదయుక్తుడై - శత్రువులతో తలపడేందుకు సిద్ధమయ్యాడు. పెద్ద పెద్ద చక్రాలున్నదీ, ప్రకాశించేదీ, జెండాతో అలంకరించబడినదీ, ధనుర్బాణాదిక శస్త్రాస్త్రాలతో సంపన్నమైనదీ, అనేక యుద్ధాలలో విజయం సాధించినది, చక్కటి గుర్రాలు పూన్చినదీ, తమ సూర్యవంశాన్వయమైనదీ అయిన రథాన్నధిరోహించి - రథ, గజ, తురగ పదాతులు - అనబడే నాలుగు రకాల బలముతో - నగరము నుండి వెలువడి - చుట్టుముట్టిన శత్రు సైన్యములపై విరుచుకు పడ్డాడు .

**ఏవం శ్రీస్కాంద పురాణాంతర్గత కార్తీక మహాత్మ్యే ఏకోనవింశతి, వింశతి అధ్యాయ్, (పందొమ్మిది - ఇరవై అధ్యాయములు**

**పదియవ (దశమ దిన) నాటి పారాయణము సమాప్తము**

# శీతాకాలం ఈ పండ్లు తినండి



శీతాకాలం మొదలైంది. ఈ కాలంలో జలుబు-దగ్గు, జ్వరం, గొంతునొప్పి వంటి సమస్యలు ఎక్కువగా బాధపెడుతూ ఉంటాయి. వింటర్‌లో ఇమ్యూనిటీ కూడా కొంత బలహీనపడుతుంది. గత కొన్ని రోజులుగా కరోనా వ్యాప్తి మళ్లీ పెరగడం ప్రారంభించింది. అటువంటి పరిస్థితుల్లో రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన ఆహారం ద్వారా ఇమ్యూనిటీని పెంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ కాలంలో.. కొన్ని రకాల పండ్లు, కూరగాయలు మన డైట్‌లో తీసుకుంటే.. రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

టమాటాలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. ఓ నివేదిక ప్రకారం.. ఒక మీడియం సైజ్ పరిమాణంలో ఉన్న టమాటాలో రిఫరెన్స్ డైలీ ఇన్‌టేక్‌లో 28% అందిస్తుంది. టమాటాలో పొటాషియం, విటమిన్లు బి, ఏ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. చలికాలంలో తరచుగా మన డైట్‌లో టమాటా చేర్చుకుంటే.. ఇమ్యూనిటీ స్ట్రాంగ్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు.

**ఆరెంజ్..** ఆరెంజ్ విటమిన్ సీ స్టోర్ హౌస్. 100 గ్రాముల నారింజలో 53.2 మిల్లీగ్రాముల విటమిన్ సి ఉంటుంది. ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది, కొల్లాజెన్‌ను పెంచుతుంది. చర్మ ఆరోగ్యానికి కొల్లాజెన్ మేలు చేస్తుంది. ఈ కాలంలో మీ రోజూ ఆరెంజ్ తింటే.. ఇమ్యూనిటీ పెరుగుతుంది.

**బ్రకోలీ..** ఒక 100 గ్రాముల బ్రోకలీలో 89.2 మిల్లీగ్రాముల విటమిన్ సి ఉందని నిపుణులు వెల్లడించారు. ఉడికించిన బ్రకోలీలో.. రోజువారీ అవసరానికి కావలసిన 57% విటమిన్ సీ అందుతుంది. బ్రకోలీలో ఫైబర్, ప్రొటీన్, పొటాషియం వంట పోషకాలూ పుష్కలంగా ఉంటాయి. ఈ కాలంలో మన ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి బ్రకోలీ సహాయపడుతుంది.

**క్యాప్సికమ్..** క్యాప్సికమ్‌లోని పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయి. దీనిలో విటమిన్ సీ అధికంగా ఉంటుంది. ఒక మీడియం సైజ్ క్యాప్సికంలో.. మన రోజూవారి అవసరాలకు కావలసిన 169% విటమిన్ సీ అందిస్తుంది. క్యాప్సికంలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలో అవయవాలు, రక్తనాళాలు, ఎముకల ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి. అలాగే క్యాప్సికంను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రోగనిరోధకశక్తిని కూడా పెంచుకోవచ్చు.

**కాలే..** ఇతర కూరగాయలతో పోలిస్తే కాలేలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. 100 గ్రాముల కాలేలో 120 మిల్లీగ్రాముల విటమిన్ సి ఉంటుంది. దీనిలో విటమిన్ ఏ, కె కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

**స్ట్రాబెర్రీ..** ఈ రుచికరమైన పండులో విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. స్ట్రాబెర్రీలోని పోషకాలు.. క్యాన్సర్, డయాబెటిస్, స్ట్రోక్, గుండె జబ్బుల వంటి సమస్యలను దూరం చేస్తాయి. ఒక కప్పు స్ట్రాబెర్రీలో 90 మిల్లీగ్రాముల విటమిన్ సి ఉంటుంది. దీనిలో మెగ్నీషియం, ఫాస్పరస్ అధికంగా ఉంటాయి. ఈ పోషకాలు మన ఇమ్యూనిటీని పెంచుతాయి.

# ఈ తొక్కల్లో ఎన్ని పోషకాలలో



బంగాళదుంపు, బీరకాయ, సొరకాయ పొట్టు తీసేసి వంట చేస్తూ ఉంటాం. యాపిల్, ఆరెంజ్, కివి వంటి.. ఎన్నో ఫ్రూట్స్‌కు తొక్క తీసేసి తింటూ ఉంటాం. తొక్క టేస్ట్‌గా ఉండదని, దానిపై కెమికల్స్ ఉంటాయని, త్వరగా అరగదని కొన్ని కూరగాయలు, పండ్ల తొక్కలు తీసేసి.. తీసుకుంటాం. మనం వృథా అంటూ పడేసే ఈ తొక్కలలో ఎన్నో పోషకాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. పండ్లతో దొరికే పోషకాలలో.. 25 నుంచి 30 శాతం తొక్కల్లోనే ఉంటాయని చెబుతున్నారు.

నారింజ తొనల కంటే.. తొక్కలలో విటమిన్ సీ రెండు రెట్లు ఎక్కువగా ఉంటుంది. విటమిన్ బి6, క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, రైబోఫ్లావిన్ వంటి పోషకాలూ పుష్కలంగా ఉంటాయి. నారింజ తొక్క త్వరగా జీర్ణం కాదు. చేదుగానూ ఉంటుంది. వీటిని కోరుకుని సలాడ్లలో వేసుకోవచ్చు. వాటిని ఎండబెట్టుకొని పొడి చేసుకొని వంటకాల్లో ఉపయోగించడం వల్ల పోషకాలు పూర్తిగా శరీరానికి అందుతాయి.

**పుచ్చకాయ..** పుచ్చకాయ లోపలి గుజ్జును తినేసి.. బయట చెక్క పడేస్తూ ఉంటాం. దీని తొక్కలో సిట్రులిన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది. కండరాల నొప్పులు తగ్గటానికి సహాయపడుతుంది. ఇది రక్తంలోంచి నైట్రోజన్‌ను తొలగించడానికి సహాయపడుతుంది. పుచ్చకాయ గుజ్జులో కన్నా తొక్కలోనే సిట్రులిన్ ఎక్కువగా ఉంటుంది. పుచ్చకాయ తొక్కను కూరగాయల మాదిరిగా వేయించుకొని తినొచ్చు. కావాలంటే పచ్చడీ చేసుకోవచ్చు. ఈ తొక్కతో వడియాలు పెడతారు. పుచ్చకాయ ఉడికించుకొని జామ్ తయారుచేసుకోవచ్చు.

**యాపిల్..** కొంతమంది యాపిల్ తొక్క తీసి తింటూ ఉంటారు. యాపిల్ పొట్టితో తింటే..విటమిన్ కె 332%, విటమిన్ ఎ 142%, విటమిన్ సి 115%, క్యాల్షియం 20%, పొటాషియం 19% ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ కూడా అధికంగా లభిస్తుంది. ఇందులో క్వెర్‌సెటిన్ అనే యాంటీఆక్సిడెంట్ కూడా ఉంటుంది. ఇది బ్రెయిన్, లంగ్స్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**కీరా దోస..** కీరా దోస ఆరోగ్యానికి మేలు చేస్తుంది. దీన్ని సాధారణంగా తొక్క తీసి తింటు ఉంటారు. దీన్ని పొట్టుతో తింటే.. మరిన్ని పోషకాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. కీరా తొక్కలో.. పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఎముకలు బలంగా ఉండటానికి, రక్తం గడ్డలు ఏర్పడకుండా చూడటానికి తోడ్పడే విటమిన్ కె కూడా అధికంగా ఉంటుంది. చర్మ ఆరోగ్యానికి ఉపయోగపడే సిలికా, జీర్ణక్రియను మెరుగుపరిచే ఫైబర్ కీరాదోసె పొట్టులో పుష్కలంగా ఉంటాయి.

**బంగాళాదుంప..** బంగాళాదుంప లోపల కన్నా.. పొట్టులోనే ఎక్కువ పోషకాలు ఉంటాయి. పొట్టు తీసి ఉడికించిన దాని కన్నా పొట్టుతీయకుండా ఉడికించిన బంగాళాదుంపలో విటమిన్ సి 175%, పొటాషియం 115%, ఫోలేట్ 111%, మెగ్నీషియం, ఫాస్ఫరస్ 110% అధికంగా ఉంటాయి. వీటి తొక్కలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఫైబర్ కడుపు నిండిన భావన కలిగేలా చేసి ఆకలిని అదుపులో ఉంచుతుంది.. తద్వారా బరువు తగ్గచ్చు.

**మామిడి..** మామిడిపండు మనమంతా చెక్కు తీసి ముక్కలు కోసుకుని తింటాం. కానీ పై చెక్కుతో సహా జ్యూస్ చేయడం వల్ల మరిన్ని పోషకాలూ, పీచుపదార్థం శరీరానికి అందుతాయని చెబుతున్నారు వైద్యులు. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. విటమిన్ ఇ, సి, యాంటీఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్, కెరొటినాయిడ్లూ అధికంగా ఉంటాయి. ఒమేగా 3, ఒమేగా 6.. రెండు రకాల పాలీఅన్‌సాచ్యురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి.

# కూరగాయల్ని ఇలా అస్సలు వండొద్దు



ఆయుర్వేదం ప్రకారం, వండిన ఆహారాన్ని 3 గంటల తర్వాత తినడం అనారోగ్యానికి కారణమవుతుంది. ఎందుకంటే వండిన చాలా సమయానికి దాని పోషక స్థాయిని కోల్పోతుంది. అయినప్పటికీ, ఇందులో పులియబెట్టిన ఆహారాలకి మినహాయింపులు ఉంటాయి. ఇవివి పోషక విలువలని నిలుపుకుంటాయి. పెంచుతాయి. కొన్ని రోజుల తర్వాత వాడినప్పుడు మంచి బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తాయి. అయితే, ఇతర ఆహారాల పరంగా పాత ఆహారాన్ని తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి.

తేమకు గురికావడం అనేది పోషకాలను తగ్గించి మీ ఆహారాన్ని బ్యాక్టీరియా, వ్యాధికారక క్రిములకి సంతానోత్పత్తి చేసే మరో తప్పు. కాబట్టి, మీరు ఆహారాన్ని వెంటనే క్లీన్ ఫిల్మ్ లేదా ఫాయిల్‌తో కప్పి ఉంచడం మంచిది.

కచ్చితమైన విధంగా మసాలాలు వేయడం వల్ల మీ పోషకాహారాన్ని తయారు చేయొచ్చు. ఇవి సరిగ్గా వేయకపోవడం వల్ల పోషకాలను పోగొట్టినవారవుతారు. అవును, మసాలాలు.. వంట చేసేటప్పుడు వేస్తారు. కొన్ని వంటల్లో చివరిగా వేస్తారు. ఎందుకంటే, అవి వేడికి త్వరగా వాటిలోని పోషకాలు పోతాయి. కాబట్టి, మీరు మిరియాలు, పసుపు, మసాలా దినుసులని సరిగ్గా వేయాలని గుర్తుంచుకోండి.

వండేందుకు ఒక రాత్రి ముందు కూరగాయలు, పండ్లని కట్ చేయడం మానేయండి. ఇది బ్యాక్టీరియా, వ్యాధికారక క్రిములు సంతానోత్పత్తికి దారి తీస్తుంది. ఆశ్చర్యపోనవసరం లేదు. ఇది మీ సమయాన్ని చాలా వరకూ సేవ్ ఇస్తుంది. కానీ, ఇది తాజా కూరగాయలు, పండ్లలోని పోషకాలను ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. కోత కూడా ఎంజైమ్స్‌ని విడుదల చేస్తుంది. దీంతో ఫ్రెష్ ప్రొడక్ట్స్ కుళ్ళిపోతుంది.

కూరగాయలు, మాంసాలు ఎక్కువగా వండటం వల్ల క్రిములు చనిపోతాయని ఓ అపోహ ఉంది. అయితే, ఈ కారణంగా పోషకాలు కూడా నాశనమవుతాయి. అవును ఎక్కువగా ఉడికించడం వల్ల పోషకాలన్నీ కరిగిపోతాయి. కేలరీలు వస్తాయి. అయినప్పటికీ, క్యారెట్, పుట్టగొడుగులు, బచ్చలికూర, కూరగాయలు, ఆకుకూరలు వండినప్పుడు ఎక్కువ పోషకమైనవి వాటి పోషకాలు పెరుగుతాయి. కానీ, మిగతవాటిని ఎక్కువగా వండడం వల్ల పోషకాలు తగ్గుతాయి.

# కీళ్ల నొప్పులు ఉంటే.. ఈ ఆహారం అసలు తినకూడదు



అర్థరైటిస్ అంటే ఎముకలు, వాటి కణజాలానికి సంబంధించిన సమస్య. ప్రపంచ వ్యాప్తంగా డయాబెటిస్, హైబీపీ, క్యాన్సర్‌లాంటి కంటే ఆర్థరైటిస్ సమస్యతో బాధపడే వారే ఎక్కువ ఉన్నారు. దీనిలో 200 కంటే ఎక్కువ రకాల అర్థరైటిస్ ఉన్నాయి. ఇందులో ఆస్టియో ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, యాంకైలోజింగ్ స్పాండైల్ ఆర్థరైటిస్, గౌట్, జువెనైల్ ఇడియోపథిక్ ఆర్థరైటిస్, లూపస్, సోరియాటిక్ ఆర్థరైటిస్, గౌట్ వంటివి కొన్ని ఉన్నాయి. అర్థరైటిస్ ప్రధాన లక్షణాలు సాధారణంగా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కీళ్ల దగ్గర నొప్పి, వాపు, అవి స్టిఫ్‌గా ఉండటం, కీళ్లలో కదలికలు తగ్గడం వంటివి కనిపిస్తాయి. భారతదేశ జనాభాలో దాదాపు 22 నుంచి 39 శాతం మంది అర్థరైటిస్‌తో బాధపడుతున్నారు. పురుషుల కంటే స్త్రీలు ఈ సమస్యతో ఎక్కువగా బాధపడుతుంటారు.

ముఖ్యంగా ఇన్ఫమేటరీ ఆర్థరైటిస్, ఆస్టియో ఆర్థరైటిస్ ఉన్నవారు కొన్ని ఆహార పదార్థాలకు, పానీయాలకు దూరంగా ఉంటే.. లక్షణాల తీవ్రతను తగ్గించుకోవ్చని నిపుణులు చెబుతున్నారు. అర్థరైటిస్ సమస్యతో బాధపడే వారు ఏ ఆహార పదార్థాలు తీసుకోకూడదో వివరించారు.

మన శరీరానికి సోడియం అవసరం. ఉప్పు.. సోడియంకు ప్రధాన మూలం. కానీ, అర్థరైటిస్ పేషెంట్స్ ఎక్కువగా తీసుకుంటే.. వారి సమస్య ఇంకా తీవ్రమవుతంది. ఉప్పు ఎక్కువగా తీసుకుంటే.. ఇన్ఫమేషన్ పెరుగుతుంది. ఉప్పు అధికంగా తీసుకునే వారికి రుమటాయిడ్ అర్థరైటిస్ సమస్య వచ్చే ప్రమాదం ఉందని అధ్యయనాలు చెబుతున్నారు.

**పెరుగు..** పెరుగు తీసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని చాలా మందికి తెలుసు. కానీ ఆర్థరైటిస్ వ్యాధి ఉన్నవారు పెరుగు తినకూడదు. పెరుగులో ఉండే ట్రాన్స్ ఫ్యాట్.. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలను పెంచుతాయి. గౌట్ సమస్య ఉన్నవారికి.. కీళ్ల నొప్పులు, స్టిఫ్‌నెస్ మరిత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా గౌట్ సమస్య ఉన్నవారు పెరుగుకు దూరంగా ఉండాలి.

**స్వీట్స్..** స్వీట్స్ ఎక్కువగా తింటే.. శరీరంలో సైటోకిన్‌లు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయి. ఇవి ఇన్ఫమేటరీ ప్రొటీన్లు. ఆర్థరైటిస్‌తో బాధపడుతున్న వారి శరీరంలో ఇప్పటికే అధిక స్థాయిలో సైటోకిన్‌లు ఉంటాయి. కీళ్లనొప్పులతో బాధపడేవారు స్వీట్స్ తింటే.. పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉంది.

**బంగాళాదుంప..** గౌట్‌తో బాధపడే వారు.. బంగాళాదుంపలు తినకూడదని ఆయుర్వేద వైద్యులు సూచిస్తున్నారు. ఆలూ తింటే.. కీళ్లలో నొప్పి, వాపు ఇంకా పెరుగుతుంది.

**పాలు..** ఆర్థరైటిస్‌లో పాలు తీసుకునే పేషెంట్స్‌లో తుంటి మార్పిడి కేసులు ఎక్కువగా కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అర్థరైటిస్ పేషెంట్స్ పాలు తాగకూడని నిపుణులు చెబుతున్నారు.

**రెడ్ మీట్..** రెడ్ మీట్‌లో సంతృప్త కొవ్వు ఎక్కువగా ఉంటుంది. రెడ్ మీట్ ఎక్కువగా తింటే.. ఇన్ఫమేషన్ ఎక్కువవుతుంది. ఇది కీళ్ల వాపుకు దారితీస్తుంది. అర్థరైటిస్ పేషెంట్స్ రెడ్ మీట్ తింటే.. వారి పరిస్థితి మరింత దిగజారుతుంది.

**పాలిష్ రైస్..** రైస్ ఎక్కువగా పాలిష్ చేస్తే.. దానిలో ఫైబర్, పోషకాలు చాలా వరకు పోతాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. పాలిష్ రైస్ ఎక్కువగా తింటే.. రక్తంలో చక్కెర స్థాయులు పెరిగే అవకాశం ఉంది. అర్థరైటిస్ పేషెంట్స్ బ్రౌన్ రైస్, క్వినోవా, తృణధాన్యాలు తినడం మంచిది.

**ఈ జాగ్రత్తలు తీసుకోండి..** అర్థరైటిస్ రాకుండా ఉండాలంటే, ఫస్ట్ స్టేజ్‌లో ఉన్నా ఆరోగ్యకరమైన లైఫ్‌స్టైల్‌తో దీన్ని దూరం చేయవచ్చు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత విశ్రాంతి, కంటినిండా నిద్ర, అన్ని రకాల పోషకాలతో కూడిన సమతులాహారం, ఒత్తిడి లేకుండా ఉండటం వంటి జాగ్రత్తలు అవసరం. ఆల్కహాల్, స్మోకింగ్‌కు దూరంగా ఉండాలి.

# మీకు జుట్టు రాలే సమస్య ఉందా? దీన్ని వైద్యపరంగా అలోపేసియా అంటారు..ఇది సామాన్యమైనది కాదు, కారణాలు, లక్షణాలు..



అలోపేసియా అనేది ఈరోజు ఆన్‌లైన్ మీడియాలో వైరల్ అవుతున్న పదం. దానికి కారణం ఆస్కార్. ఈరోజు ఆస్కార్ వేడుకల్లో ప్రెజెంటర్ క్రిస్ రాక్ ప్రముఖ నటుడు విల్స్మిత్ చేతిలో ఓడిపోయాడు. ఉత్తమ నటుడిగా ఆస్కార్‌ను గెలుచుకున్న విల్ స్మిత్ తన భార్య జాడా పింకెట్ స్మిత్ జుట్టును ప్రెజెంటర్ ఎగతాళి చేయడంతో ఆగ్రహం వ్యక్తం చేశాడు. క్రిస్ తన భార్య అలోపేసియాని ఎగతాళి చేశాడు. దీంతో ఆస్కార్ వేదిక సంఘర్షణ వేదికగా మారింది.

అలోపేసియా అంటే ఏమిటి, దాని కారణాలు ఏమిటి, దాని లక్షణాలు ఏమిటి మరియు దానిని ఎలా పరిష్కరించవచ్చు అనే విషయాలపై మనలో చాలా మందికి అనేక సందేహాలు ఉంటాయి. జుట్టు వృత్తాకారంలో రాలిపోతుంది. కాబట్టి, అలాంటి వాటిపై శ్రద్ధ వహించాలి. అసాధారణ పరిస్థితుల్లో జుట్టు రాలిపోకుండా చూసుకోవాలి. మనలో మంచి శాతం మందికి ఈ పరిస్థితి తరచుగా వచ్చే అవకాశం ఉంది.

అలోపేసియా అంటే ఏమిటి? జుట్టు రాలడం అనేది ప్రతి ఒక్కరికీ వస్తుంది. కానీ అది ఎక్కువ అయినప్పుడు జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే అలోపేసియా అరేటా అనేది ప్యాచ్‌లలో జుట్టు రాలడానికి కారణమయ్యే పరిస్థితి. ఈ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తులు పాచెస్‌లో జుట్టు రాలడాన్ని అనుభవిస్తారు. కానీ కొందరిలో ఈ వ్యాధి పరిస్థితి కాస్త ఆలస్యంగా మారుతుంది. కొందరిలో జుట్టు పూర్తిగా రాలిపోతుంది. అలోపేసియా టోటలస్ అనేది జుట్టు పూర్తిగా రాలడం. కానీ ఈ పరిస్థితి తరువాత శరీరానికి వ్యాపించినప్పుడు, దానిని అలోపేసియా యూనివర్సాలిస్ అంటారు. అయితే ఇది ఆరోగ్య సమస్య కాదు.

కారణాల గురించి ఎలా? దీనికి కారణాలు ఏమిటో చూద్దాం. ఇది శరీరం యొక్క రోగనిరోధక వ్యవస్థ శరీరాన్ని నాశనం చేసే స్థితిని సూచిస్తుంది. దీనిని ఆటో ఇమ్యూన్ వ్యాధి అంటారు. శరీరం యొక్క రోగనిరోధక వ్యవస్థ జుట్టుతో తప్పుగా ప్రవర్తించడం వల్ల ఈ పరిస్థితులు ఏర్పడతాయి. అయితే ఇది ఎందుకు జరుగుతుందో ఇంకా అర్థం కాలేదు.

వివిధ రకాల అలోపేసియా ఇరవైకి పైగా అలోపేసియా పరిస్థితులు ఉన్నాయి. ఇందులో తలపై వెంట్రుకలు రాలడాన్ని మనం గమనించవచ్చు. ఒక సాధారణ పరిస్థితి పాచినెస్. ఇందులో నాణెం సైజులో తలపై వెంట్రుకలు రాలిపోతాయి. ఇది చాలా మందిలో ఉండే సాధారణ పరిస్థితి. తదుపరిది టోటాలిస్ అనే అలోపేసియా పరిస్థితి. వారి తలపై ఉన్న వెంట్రుకలన్నీ రాలిపోతున్నాయి. ఇది కాకుండా, వాటిలో ఒక వెంట్రుక లేని పరిస్థితి ఉంది. అలోపేసియాలో తదుపరిది యూనివర్సాలిస్ అంటారు. దీనివల్ల తలపైనే కాకుండా శరీరంలోని మిగిలిన భాగాల్లో కూడా వెంట్రుకలు రాలిపోతాయి. వాటిలో, శరీరం మరియు తలపై ఉన్న అన్ని వెంట్రుకలు రాలిపోతాయి.

వ్యాధి గురించి వాస్తవాలు మనలో ప్రతి ఒక్కరూ అలోపేసియా అరేటా గురించి కొన్ని ముఖ్యమైన విషయాలను తెలుసుకోవాలి. ఎందుకంటే అనారోగ్యం ఎవరికైనా ఎప్పుడైనా రావచ్చు. కాబట్టి ఈ విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ వ్యాధి గురించి కొన్ని వాస్తవాలు ఉన్నాయి. వాటి గురించి మరింత తెలుసుకోండి. ప్రతి ఐదుగురిలో ఒకరికి ఈ వ్యాధి వచ్చే ప్రమాదం ఉంది. కొద్ది రోజుల్లోనే పూర్తి స్థితికి చేరుకుంటుంది. తక్కువ జుట్టు రాలుతున్న వారికి, ఇది తక్కువ వ్యవధిలో జుట్టు తిరిగి పెరుగుతుంది. నిజం ఏమిటంటే అలోపేసియాకు చికిత్స లేదు.

పరిష్కారాలు నిజం ఏమిటంటే అలోపేసియాకు ఖచ్చితమైన నివారణ లేదు. కానీ కొన్ని హెూం రెమెడీస్ జుట్టు రాలడాన్ని కొంతమేరకైనా నివారించడంలో సహాయపడతాయి. చాలా మంది ఉల్లి రసాన్ని జబ్బులకు ఔషదంగా ఉపయోగిస్తారు. అంతే కాకుండా గ్రీన్ టీ, ఆల్మండ్ ఆయిల్, రోజ్‌మేరీ ఆయిల్, తేనె లేదా కొబ్బరి పాలు కలిపి తలకు పట్టించడం మంచిదని చాలా మంది అంటున్నారు. ఇవి హానికరం కానప్పటికీ, మీ జుట్టు రాలకుండా నిరోధించడంలో ఇవి సహాయపడవు అనేది నిజం. వ్యాధిని పూర్తిగా నివారించడం సాధ్యం కాదన్నది నిజం.

## ముఖ సౌందర్యం కోసం మీగడ రాస్తే..అసలుకే మోసం వస్తుందా



చర్మ సంరక్షణ, ముఖ సౌందర్యం కోసం చాలామంది మీగడ రాస్తుంటారు. దీనివల్ల ప్రయోజనాలు ఉన్నా..దీర్ఘకాలంలో నష్టాలే ఎక్కువంటున్నారు.

అందం, నిగనిగలాడే చర్మం కోసం వివిధ రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. ఖరీదైన బ్యూటీ ఉత్పత్తులతో పాటు చిట్కాలు కూడా వినియోగిస్తుంటారు. చర్మం అందాన్ని పెంచేందుకు చాలామంది మీగడ రాస్తుంటారు. పోషకాలతో నిండి ఉండే మీగడతో చర్మం నిగనిగలాడుతుంది. ఇందులో ఉండే ప్రోటీన్, ఫ్యాట్ చర్మాన్ని మృదువుగా, మెరిసేట్టు చేస్తాయి. చర్మం డ్రైనెస్ దూరమౌతుంది. అయితే మీగడతో ప్రయోజనాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయి. మీగడ రోజూ రాయడం వల్ల కలిగే నష్టాలేంటో చూద్దాం.

మీగడ రాయడం వల్ల పింపుల్స్ సమస్య ఉత్పన్నం కావచ్చు. ముందు నుంచే పింపుల్స్ ఉంటే ముఖంపై మీగడ రాయకూడదు. ఎందుకంటే మీగడ అనేది చర్మం పోర్స్‌ను బ్లాక్ చేస్తుంది. ముఖంపై దుమ్ము ధూళి పేరుకుపోతుంది. ఫలితంగా యాక్నే సమస్య పెరుగుతుంది.

ముఖంపై మీగడ రాయడం వల్ల దురద, మంట వంటి సమస్య పెరుగుతుంది. చర్మం సెన్సిటివ్‌గా ఉండేవాళ్లు కూడా మీగడ రాయకూడదు. ముఖ్యంగా ముఖంపై రాయకుండా ఉండాలి. ముఖంపై మీగడ రాయడం వల్ల ప్యాచీ స్కిన్ సమస్య తలెత్తుతుంది. ముఖ్యంగా మీగడ రాసిన తరువాత ఎండలో ఎక్స్‌పోజ్ కాకూడదు. లేకపోతే ట్యానింగ్ సమస్య ఏర్పడుతుంది.

# ప్రజా సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి కృషి చేయాలి



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి శిరీష వైసిపి మంత్రులు పై మండపడ్డారు. పిఠాపురం పట్టణం సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ సోమవారం రాజమహేంద్రవరంలో వైసిపి కాపు సామజిక వర్గ మంత్రులు ప్రత్యేకంగా ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం హాస్యాస్పదమని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయడం సరికాదని కాపు సామాజిక వర్గ ప్రజలు మాత్రమే ఓటు వేస్తే వైసీపీ మంత్రులు గెలవలేదని ప్రజలందరూ ఓట్లు వేస్తే గెలిచారాని అది గుత్తి ఎరిగి వైసీపీ మంత్రులు ప్రజా సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు దూలపల్లి రత్నం, పిల్లా సునీతమ్మ, నాయకులు గంజి గోవిందరాజులు, వాకపల్లి సూర్య ప్రకాష్, సూరిబాబు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అగ్నిమాపక అధికారికి సేవా పథకం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జిల్లా అగ్నిమాపక అధికారి పి శ్రీనివాస్ అగ్నిమాపక శాఖలో అందించిన ఉత్తమ సేవలకు గాను రాష్ట్ర ప్రభుత్వం సేవా పథకం కు ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర విపత్తుల నిర్వహణ, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ సిఫార్సుల మేరకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓట్లు చేర్పుపై పార్వతిపురం మున్సిపాలిటీలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన ఎమ్మెల్యే



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మున్సిపాలిటీ ప్రత్యేక డ్రైవ్ ఎమ్మెల్యే జోగారావు పురపాలక సంఘంలో బుధవారం నిర్వహించిన సుడిగాలి పర్యటన చేపట్టిన ఎమ్మెల్యే 15 వార్డు సచివాలయంలలో పర్యటించి పట్టభద్రుల ఓట్ల చేర్పుపై వరుస సమీక్షలు నిర్వహించిన ఎమ్మెల్యే జోగారావు పార్వతీపురం పురపాలక సంఘంలో గల మొత్తం 30 వార్డులకు చెందిన 15 వార్డు సచివాలయంలో వరుసగా సందర్శించి సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లతో సమీక్షలు నిర్వహించి అవార్డుల పరిధిలో ఉన్న అందరి పట్టభద్రులచే ఓట్లు నమోదు చేయించాలని సూచించారు. పార్వతిపురం పురపాలక సంఘంలో ఇంతవరకు ఆన్లైన్ మరియు ఆఫ్లైన్లో ఓటు కొరకు నమోదు చేసిన వారితో పాటు ఇంకా ఏ విధంగా అప్లై చేయని వారిని సైతం వచ్చే ఏడో తారీఖు లోపు అప్లై చేయించేలా కృషి చేయాలని సూచించిన ఎమ్మెల్యే జోగారావు పురపాలక సంఘంలో గల ఏ ఒక్క పట్టభద్రుడు కూడా ఓటు నమోదు చేసుకోకుండా ఉండకూడదని శతశాతం కోర్ట్ ఎన్రోల్మెంట్ అయ్యేలా చూడాలని అందుకు పూర్తి బాధ్యత బిఎల్వోలు తీసుకోవాలని ఆదేశించిన ఎమ్మెల్యే జోగారావు మున్సిపల్ చైర్పర్సన్, కమిషనర్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి 30 వార్డుల పరిధిలో గల 15 వార్డు సచివాలయంలలో సందర్శించి ఓట్ల చేర్పు ప్రక్రియను ఎమ్మెల్యే జోగారావు మరింత వేగవంతం చేసారు.

# నేటినుండి 7వ తేదీ వరకు ఏపీపీఎస్సీ పరీక్షలు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఈ నెల 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జరగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ (ఏపీపీఎస్సీ) పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని పరీక్షల నోడల్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్‌రెడ్డి సమన్వయ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో డీఆర్వో కె.శ్రీధర్ రెడ్డి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ఏపీపీఎస్సీ వివిధ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ పోస్టుల భర్తీకి నిర్వహించనున్న కంప్యూటర్ బేస్డ్ అన్ లైన్ పరీక్షలను సక్రమంగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలన్నారు. కాకినాడ జిల్లాలో ఈ నెల 3వ తేదీ గురువారం, 4వ తేదీ శుక్రవారం, 6వ తేదీ ఆదివారం, 7వ తేదీ సోమవారం నాలుగు రోజుల పాటు ఈ పరీక్షలు జరగనున్నాయని ఆయన తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, క్యాలిక్యులేటర్లు వంటివి పరీక్ష హాల్‌లోకి తీసుకెళ్లకూడదని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ కు సంబంధించి ఏఎన్ఎంలు పరీక్ష కేంద్రాల్లో అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు డీఆర్వో సూచించారు. సమావేశంలో రెవెన్యూ, ఏపీపీఎస్సీ పరీక్షల విభాగం, పోలీస్, వైద్య ఆరోగ్య, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్ట్ అమల్లోకి తీసుకొని రావాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్ట్ అమల్లోకి తీసుకొని రావాలని,దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో కాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ,నవంబర్25న పార్లమెంట్ మార్చ్ నీ జయప్రదం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి.రాజేంద్ర బాబు ,రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్ కోరారు. నవంబరు 25 పార్లమెంట్ మార్చ్ వాల్ పోస్టర్ (గోడ పత్రిక) ఆవిష్కరణ కార్యక్రమం మరియు పార్వతీపురం మన్యం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం బుదవారం పార్వతీపురం బైపాస్ రోడ్డులో గల సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిందీ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్ ను అమలు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని నిలుపుదల చేయాలని, దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 25వ తేదీన చలో ఢిల్లీ''పార్లమెంట్ మార్చ్''కార్యక్రమంనీ జయప్రదం చేయాలని కోరారు. నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు ఎన్నికల సమయంలో ప్రతిఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఎనిమిది సంవత్సరాల గడుస్తున్న నేటికీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకపోగా నిరుద్యోగుల సమస్యల గురించి ప్రశ్నిస్తే నిరుద్యోగులు పకోడీ బండ్లు పెట్టుకుని బ్రతకండి అంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్ర మంత్రులు మాట్లాడడం సిగ్గుచేటనీ అన్నారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్నటువంటి 27 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా యువతకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారంటీ యాక్ట్ ను అమలులోకి తీసుకురావాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వ్యక్తులకు తొత్తుగా వ్యవహరిస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు దార దత్తం చేయడంతో పాటు నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా వ్యవస్థను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పే ప్రయత్నం జరుగుతుందని నూతన జాతీయ విద్యా విధానాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 25 ఢిల్లీలో జరిగే పార్లమెంట్ మార్చి కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి కే మన్మధరావు,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కె . గోపి నాయుడు, బిటి నాయుడు, శానిటైజర్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సింహాద్రి దుర్గారావు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సింహాద్రి కిరణ్, సాయి, సంతోష్, తిరుపతి,తదితరులు పాల్గొనడం జరిగింది.

# క్రికెట్ చరిత్రల్లో వన్డేల్లో తొలి వికెట్ టేకర్ అలాన్ థామ్సన్ కన్నుమూత



**న్యూఢిల్లీ:** క్రికెట్ చరిత్రల్లో వన్డేల్లో తొలి వికెట్ టేకర్ గా ఖ్యాతి గడించిన ఆస్ట్రేలియా మాజీ ఫాస్ట్ బౌలర్ అలాన్ థామ్సన్ (76) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న థామ్సన్.. మంగళవారం తుది శ్వాస విడిచాడు. ఈ విషయాన్ని అతడి సోదరుడు ట్విట్టర్ వేదికగా ప్రకటించాడు. మాజీ ఆస్ట్రేలియా క్రికెటర్ అలాన్ థామ్సన్ మరణించాడని తెలిపాడు. అలెన్ థామ్సన్ కు కొద్దిరోజుల క్రితం జారి పడడంతో తుంటి గాయానికి చికిత్స జరిగింది. అప్పటి నుంచి పరిస్తితి మెరుగుపడలేదు. ఆఖరికి అలాన్ ఈ లోకాన్ని విడిచి పెట్టి వెళ్లిపోయాడు. విక్టోరియాకు చెందిన అలాన్ ఆస్ట్రేలియా తరుపున ఒక వన్డే నాలుగు టెస్ట్ మ్యాచులు మాత్రమే ఆడాడు. నాలుగు టెస్టుల్లో 12 వికెట్లు అలాన్ సాధించాడు. అదేవిధంగా అతడి బౌలింగ్ యాక్షన్ కూడా అందరికంటే భిన్నంగా ఉంటుంది. క్రికెట్ లో ఇతడిని ముద్దుగా 'ఫ్రాగీ' అని పిలుస్తారు. ఇక ఫస్ట్ క్లాస్ క్రికెటర్ లో విక్టోరియా తరుపున 44 మ్యాచ్ లు ఆడిన అలాన్.. 184 వికెట్లు పడగొట్టాడు. ప్రపంచ వన్డే చరిత్రలో 1971 జనవరి 5న ఇంగ్లండ్-ఆస్ట్రేలియా మధ్య తొలి మ్యాచ్ జరిగింది. మెల్బోర్న్ టెస్టులో ప్రతికూల వాతావరణం కారణంగా ఆస్ట్రేలియా - ఇంగ్లండ్లు ఎంసీజీ గ్రౌండ్ లో ప్రపంచంలోని మొదటి వన్డేని ఆడాయి .థామ్సన్ మ్యాచ్లో మొదటి వికెట్ను తీసుకున్నాడు అతను ఒక పుల్ను మిస్క్యూ చేసిన జియోఫ్ బాయ్కాట్ను ఔట్ చేశాడు. స్క్వేర్ లెగ్ వద్ద బిల్ లారీకి క్యాచ్ఇచ్చాడు. ఆస్ట్రేలియా గెలిచిన 40 ఓవర్ల మ్యాచ్లో అతను తన ఎనిమిది ఓవర్లలో 22 పరుగులకు 1 వికెట్ తీసుకున్నాడు.ఈ మ్యాచ్ లో తొలి వికెట్ ఆసీస్ కు ప్రాతినిధ్యం వహించిన అలాన్ థామ్సన్ కు దక్కింది. తద్వారా వన్డేల్లో తొలి వికెట్ సాధించిన బౌలర్ గా అలాన్ నిలిచాడు. ఈ మ్యాచ్ లో 8 ఓవర్లు బౌలింగ్ చేసిన అలాన్ 22 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ సాధించాడు.

# జగనన్న ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13వ వార్డు, రామకృష్ణాపురంలో జీవీఎంసీ నిధులు 36.50 లక్షలతోఓపెన్ కల్వర్టు పనులకు శంకుస్థాపన చేసారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖ నగర పాలక సంస్థ మేయర్ గొలగని హరి వెంకట కుమారి ,వీఎంఆర్ డిఏ చైర్ పర్సన్ , విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల , స్థానిక కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ పాల్గొన్ని బుధవారం శంకుస్థాపన చేసారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం రామకృష్ణాపురానికి తగు న్యాయం చేస్తామని స్థానిక శాసనసభ్యులు చెప్పి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఆ ప్రాంతానికి అభివృద్ధి , మౌలిక వసతులు కల్పించలేదని అన్నారు . జగనన్న ప్రభుత్వంలో రోడ్లు కాలువలు అన్ని మౌలిక వసతులు రామకృష్ణాపురానికి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో రామకృష్ణాపురం ప్రజలందరికీ మంచి రోజులు రాబోతున్నాయని ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టి అందరికీ న్యాయం చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో వర్క్ ఎ.ఈ అప్పాజీ, జీవీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకర గోవింద్, వంకర బాబురావు, సుబ్బారావు, వెంకట్ రెడ్డి, దుర్గారావు, వీర్రాజు, శ్రీను , తూర్పు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు గుడిపాటి విక్టర్ , నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వి.ఎస్.రెడ్డి సన్స్ గోడౌన్‌లో విజిలెన్స్ అధికారుల తనిఖీ



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** బుధవారం కాకినాడ జిల్లాలోని తురంగి గ్రామంలో వి.ఎస్ రెడ్డి సన్స్ వారి గోడౌన్లో పి.డి.ఎస్ బియ్యం అక్రమముగా నిల్వ చేశారు అన్న సమాచారముతో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ మరియు సివిల్ సప్లయ్స్ అధికారులతో సదరు గోడౌన్ ను తనిఖీ చేయగా, సదరు గోడౌన్లో 122 బస్తాలలో సుమారు 60.42 క్వింటాల పి.డి.ఎస్ బియ్యంను గుర్తించటమైనది, సదరు పి.డి.ఎస్ బియ్యంను పినపోతు రాజు మరియు బుడంకాయల మహాలక్ష్మి అనువార్లు గొల్లప్రోలు, కాకినాడ పరిసర ప్రాంతములలో గల రేషన్ కార్డు దారుల నుండి కొనుగోలు చేసి కాకినాడకు చెందిన ఆనందరెడ్డి అను వారికి అమ్ముచుండగా తనిఖీ అధికారులు పట్టుకొని సదరు గోడౌన్ నందు గల సుమారు రూ 3,04,710/- లు విలువ గల ఆటో, మోటార్ సైకల్, ఒక్క కాటా మరియు 60.42 క్వింటాల పి.డి.ఎస్(చౌక బియ్యం) ను సివిల్ సప్లయ్స్ అధికారులు సీజ్ చేసి 6-ఏ క్రింద కేసు నమోదు చేసి, పై తెలిపిన కొనుగోలుదారులు అయిన పినపోతు రాజు మరియు బుడంకాయల మహాలక్ష్మి, ఆనందరెడ్డి మరియు సంబందిత వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు కొరకు ఇంద్రపాలెం పోలీసు స్టేషన్ కు సిఫారసు చేయటమైనది.

ఈ తనిఖిలలో కార్యాలయ ఇన్స్పెక్టర్లు టి.శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ విజయకుమార్, హెడ్ కానిస్టేబుల్ జీవానందం, కానిస్టేబుల్స్ లోవకుమార్, ఈశ్వర్ మరియు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు.

# అయోడిన్ ఉప్పునే విక్రయించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అయోడిన్ కలిగిన ఉప్పునే విక్రయించాలని జిల్లా ఆహార భద్రతాధికారి పోడూరి వెంకటరమణ అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా ఆహార భద్రతాధికారి ఆధ్వర్యంలో అయోడిన్ ఉప్పు వాడకం వల్ల ఆరోగ్యానికి కలిగే ఉపయోగాలు, అవశ్యకతపై వర్తక వ్యాపారులకు బుధ వారం అవగాహన కల్పించారు. అయోడిన్ లేని ఉప్పును అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పార్వతీపురంలో వివిధ ఉప్పు విక్రేత సంస్థలలో తనిఖీలు నిర్వహించారుఈ కార్యక్రమంలో కంజ్యూమర్ గైడేన్స్ జోనల్ కో ఆర్డినేటర్ కె రాజేష్, వర్తక సంఘం అధ్యక్షులు జి. రామకృష్ణ, కె. వాసుదేవరావు ఇతర వ్యాపారులు పాల్గొన్నారు.

# 2030 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

**న్యూఢిల్లీ:** ప్రపంచంలో 2030 నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రముఖ అంతర్జాతీయ బ్యాంక్.. మోర్గాన్ స్టాన్లీ తెలిపింది. ప్రస్తుతం భారత్ ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఐదో స్థానంలో ఉన్న బ్రిటన్ను అధిగమించి భారత్ ఆరో స్థానం నుంచి ఐదో స్థానంలోకి దూసుకుపోయింది.ఈ నేపథ్యంలో తాజాగా మోర్గాన్ స్టాన్లీ 2030 నాటికి భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో మూడో స్థానాన్ని సొంతం చేసుకుంటుందని వివరించింది. ఈ మేరకు తన తాజా నివేదికను వెల్లడించింది. 'వై దిస్ ఈస్ ఇండియా డికేడ్' పేరుతో రూపొందించిన నివేదికలో భారత ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తును బ్యాంక్ వివరించింది.ప్రపంచ దేశాలు అన్నీ ఆర్థిక మాంద్యం పరిస్థితులను ఎదుర్కొంటే ఒక్క భారతదేశం మాత్రమే మాంద్యాన్ని తప్పించుకుంటుందని పలు అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మోర్గాన్ స్టాన్లీ కూడా తన నివేదికలో ఇదే విషయాన్ని పేర్కొంది.తయారీ ఇంధనం డిజిటల్ రంగాల్లో పెట్టుబడుల ద్వారా భారత్ ఆర్థిక వృద్ధి సాధిస్తుందని మోర్గాన్ స్టాన్లీ వెల్లడించింది. తద్వారా భారతదేశం ఆర్థిక వ్యవస్థ బలం పుంజుకుంటుందని తెలిపింది. ఈ నేపథ్యంలో ఈ దశాబ్దం చివరి నాటికి అంటే 2030 భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని స్పష్టం చేసింది. వచ్చే పదేళ్లలో ఇంధన రంగంలో 700 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేసింది.అత్యధిక యువ జనాభా (పనిచేయగలిగే జనాభా) డిజిటలైజేషన్ డీకార్బనైజేషన్ డీగ్లోబలైజేషన్ ఈ నాలుగు అంశాలు భారత్కు సానుకూలంగా ఉన్నాయని మోర్గాన్ స్టాన్లీ వెల్లడించింది. ఈ క్రమంలో ఈ దశాబ్దం చివరి నాటికి ప్రపంచ వృద్ధిలో ఐదో వంతు భారత్లో నమోదవుతుందని పేర్కొంది.2031 నాటికి భారత జీడీపీలో తయారీ రంగం వాటా 21 శాతానికి పెరుగుతుందని మోర్గాన్ స్టాన్లీ బ్యాంక్ తన నివేదికలో అంచనా వేసింది. ఇది 1 ట్రిలియన్ డాలర్లకు




సమానమని వెల్లడించింది. తయారీ రంగం పుంజుకోవడంతో భారత ఎగుమతులు 2031 నాటికి 4.5 శాతానికి రెట్టింపు అవుతాయని పేర్కొంది. తయారీ రంగం దూకుడుతో భారత్కు 1.2 ట్రిలియన్ డాలర్ల ఎగుమతి అవకాశాలు లభిస్తాయని బ్యాంక్ తన నివేదికలో వివరించింది.అదేవిధంగా డిజిటలైజేషన్తో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 650 మిలియన్ల నుంచి 960 మిలియన్లకు పెరుగుతుందని పేర్కొంది. ఆన్ లైన్ ద్వారా షాపింగ్ చేసే వారి సంఖ్య 250 మిలియన్ల నుంచి 700 మిలియన్లకు చేరుతుందని మోర్గాన్ స్టాన్లీ తన నివేదికలో వెల్లడించింది.ఆర్థిక వృద్ధితో 2021%--%30లో గ్లోబల్ కార్ల అమ్మకాల్లో దాదాపుగా 25 శాతం ఒక్క భారతదేశం నుంచే అమ్ముడవుతాయని తెలిపింది. అదేవిధంగా ఏడాదికి 35000 డాలర్ల కన్నా ఎక్కువ సంపాదిస్తున్న కుటుంబాల సంఖ్య రాబోయే దశాబ్దంలో ఐదు రెట్లు పెరిగి 25 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా వేసింది.రెండు ఏళ్ల కరోనా సంక్షోభంలో సైతం భారతదేశంలోని పరిశ్రమల్లో ఉపాధి పొందుతున్న వారి సంఖ్య 4.3 మిలియన్ల నుంచి 5.1 మిలియన్లకు పెరిగిందని మోర్గాన్ స్టాన్లీ తెలిపింది. ప్రపంచ సేవా రంగంలో భారత దేశం వాటా 60 బేస్ పాయింట్లు పెరిగి 4.3 శాతానికి చేరుకుందని వెల్లడించింది.

# మంగు రాజగోపాల్ కు వైఎస్సార్ జీవిత సాఫల్య అవార్డు

## 'ఇది ఉత్తరాంధ్ర జర్నలిస్టులకు గుర్తింపు'



వైఎస్ఆర్ లైఫ్ టైం ఎచీవ్ మెంట్ అవార్డును ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారి ద్వారా స్వీకరిస్తున్న పాత్రికేయ ప్రముఖులు మంగు రాజగోపాల్

విభిన్న రంగాల్లో అత్యుత్తమ సేవలందించిన ప్రముఖులకు డాక్టర్ వైఎస్సార్ పేరిట ఇస్తున్న అవార్డులను ఈ ఏడాది కూడా రాష్ట్రప్రభుత్వం మంగళవారం విజయవాడలో కన్నుల పండుగగా జరిగిన ఒక కార్యక్రమంలో ప్రదానం చేసింది. ఇరవై మంది ప్రముఖులకు వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డులను, పది మంది ప్రముఖులకు వైఎస్సార్ అవార్డులను ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి అందజేశారు. గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యమంలో దివంగత నేత వైఎస్ సతీమణి విజయమ్మ కూడా పాల్గొన్నారు.

లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డులను అందుకున్న ఇరవైమంది ప్రముఖుల్లో ఉత్తరాంధ్రకు చెందిన సీనియర్ జర్నలిస్టు మంగు రాజగోపాల్ కూడా ఉన్నారు.

1953 లో జన్మించిన ఆయన స్వస్థలం శ్రీకాకుళం కాగా స్థిరపడ్డ ఊరు విశాఖపట్నం. శ్రీకాకుళం మునిసిపల్ స్కూలులో ప్రాధమిక విద్యాభ్యాసం చేశారు. విశాఖపట్నం మిసెస్ ఏవిఎన్ కళాశాలలో బి.కాం చదివారు. తెలుగు భాష, సాహిత్యాల పట్ల ఎనలేని అభిమానం ఉన్న రాజగోపాల్ హైస్కూలు, డిగ్రీ చదివే రోజుల్లోనే ఎన్నో కథలు రాశారు. ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి వార పత్రికల్లో, తరుణి, వసుధ వంటి ఎన్నో మాస పత్రికల్లో ఆయన కథలు అచ్చయ్యాయి.

1976 లో హైదరాబాద్ ఈనాడు లో సబ్ ఎడిటర్ ట్రయినీగా రాజగోపాల్ పాత్రికేయ ప్రస్థానం ప్రారంభమైంది. ఈనాడు, ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్ ప్రెస్, ఆంధ్రభూమి, సూర్యప్రభ, ఆంధ్రజ్యోతి, ఆదాబ్ హైదరాబాద్, మన తెలంగాణ పత్రికల్లో, ఏబిఎన్, హెచ్ ఎంటీవీ చానెళ్లలో ట్రయినీ మొదలుకొని ఎడిటర్ స్థాయి వరకు ఎన్నో హెూదాల్లో పని చేశారు. దాదాపు 45 ఏళ్ల పాత్రికేయ ప్రస్థానంలో సగం కాలం విశాఖపట్నంలో, సగం కాలం హైదరాబాద్ లో గడిచింది.

దాదాపు 35 సంవత్సరాలు పత్రికారంగంలో ఒక వెలుగు వెలిగిన జిల్లా టాబ్లాయిడ్స్ కి ఓం ప్రథమంగా నాంది పలికింది రాజగోపాల్ గారే. ఆయన ఆంధ్రభూమి, విశాఖపట్నం న్యూస్ ఎడిటర్‌గా ఉన్నప్పుడు కేవలం ఆ ఎడిషన్ కే పరిమితం చేస్తూ 'ఆంధ్రభూమి అనుదిన అనుబంధం' పేరుతో జిల్లా వార్తల కోసం టాబ్లాయిడ్ సైజులో అనుబంధాలు ప్రారంభించి చరిత్ర సృష్టించారు.

వర్తమాన రాజకీయాలపై పదునైన వ్యంగ్యాస్త్రాలు ఎక్కుపెట్టడంలో రాజగోపాల్ ది అందె వేసిన చేయి. ఆంధ్రజ్యోతి హైదరాబాద్ ఎడిషన్ పని చేస్తున్నప్పుడు ఆదివారం అనుబంధంలో 'సరదాకి' శీర్షికతో అయిదేళ్ల పాటు రాజగోపాల్ రాసిన రాజకీయ వ్యంగ్య రచనలు ఆయనకు ఎనలేని పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాయి. ఈ రచనలు 'సరదాకి' పేరుతోనే పుస్తకంగా కూడా వచ్చింది.

వ్యంగ్య రచనలో రాజగోపాల్ ప్రతిభకు గుర్తింపుగా హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఆయనకు ఉత్తమ హాస్య రచయిత అవార్డుతో సత్కరించింది. శ్రీకాకుళం జిల్లా అవతరణ స్వర్ణోత్సవాల సందర్భంగా 2000 లో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజగోపాల్ ని శ్రీకాకుళం జిల్లాకి చెందిన ఉత్తమ జర్నలిస్టుగా స్వర్ణోత్సవాల వేదికపై సత్కరించారు. వర్కింగ్ జర్నలిస్టుగా రాజగోపాల్ నాలుగు దశాబ్దాల ప్రస్థానానికి గుర్తింపుగా 2017లో తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు రాజగోపాల్ ని రవీంద్రభారతిలో జరిగిన ఒక సభలో సత్కరించారు. ఇంకా హైదరాబాద్ లో కిన్నెర వంటి ప్రముఖ సాంస్కృతిక సంస్థల నుంచి కూడా ఆయన సత్కారాలు అందుకున్నారు.

" ఇది ఉత్తరాంధ్ర జర్నలిస్టులకు ప్రభుత్వ గుర్తింపుగా భావిస్తున్నాన"ని ఈ సందర్భంగా రాజగోపాల్ అన్నారు.

# జర్నలిస్టులకు పెన్షన్ మంజూరు పట్ల తమిళనాడు సి ఎం.స్టాలిన్ కి ఎ ఐ ఎన్ ఈ ఎఫ్ కృతజ్ఞతలు

## రైల్వే పాస్‌ల పునరుద్ధరణ, టోల్ గేట్ రుసుం మినహాయింపు కి ప్రధానికి విజ్ఞప్తి



**విజయవాడ:** తమిళనాడు రాష్ట్రంలో పదవి విరమణ పొందిన జర్నలిస్టులకు నెలకు 10 వేల రూపాయలు పెన్షన్ ఇస్తున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించి ఈ మేరకు తొలివిడతగా 41 మంది రిటైర్డ్ జర్నలిస్టులకు ఈ పథకం కింద పెన్షన్ జారీ ధ్రువీకరణ పత్రాలను అందజేయటం పట్ల ఆల్ ఇండియా న్యూస్ పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏ ఐ ఎన్ ఈ ఎఫ్) జాతీయ సీనియర్ అధ్యక్షులు చలాది పూర్ణచంద్రరావు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ కి ఈ రోజు కృతజ్ఞతలు తెలుపుతూ ఒక లేఖ వ్రాశారు.

అలాగే కోవిడ్ సమయంలో తమిళనాడులో మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందిస్తున్నట్లు కూడా ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించటం పట్ల పూర్ణచంద్రరావు పేర్కొంటూ అనేక సార్లు ఈ విషయంలో విజ్ఞప్తి చేసినా అనేక రాష్ట్రప్రభుత్వాలు పట్టించుకోక ప్రజాస్వామ్యంలో నాల్గోవ ఎస్టేట్ గా గొప్పగా చెప్పుకునే వృత్తిలో పనిచేస్తున్న జర్నలిస్టుల పట్ల నిర్లక్ష ధోరణి అవలింభిస్తుండగా,మీరు మాత్రం అమ్మలా మా బాధితుల జర్నలిస్టులను ఆదుకోవటం ఆ రాష్ట్ర జర్నలిస్టుల అదృష్టం అని పూర్ణచంద్రరావు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ లో కూడా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటు ఆదరణ పొందుతున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా ఈ రెండు విషయాలతో పాటు అర్హులైన వారికి వచ్చే సంవత్సరం నుండి అక్రిషన్లు జారీలో జీ. ఒ 142 నీ సరళీకృతం చేసి జారీ చేసేలా అదేశాలివ్వాలని ,ఆరోగ్య భీమా పథకం ఈ ఎస్ హెచ్ కి లింక్ చెయ్యకుండా జర్నలిస్టులకు ప్రత్యేకం గా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో కోరారు .

ఒక వైపు జాతీయస్థాయిలో జర్నలిస్టుల సమస్యలు పై పదే పదే.విజ్ఞప్తి చేస్తుంటే, ఎప్పటినుండో జర్నలిస్టులకు వున్న రైల్వే కన్సెషన్ పాస్ లు రద్దు చేస్తూ తీసుకున్న కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకుని వెంటనే పునరుద్ధరించాలని, జాతీయ రహదారులపై వెళ్ళే జర్నలిస్టుల వాహనాలకు టోల్ గేట్ రుసుం నుండి మినహాయించాలని కూడా పూర్ణంద్రరావు ప్రధాని నరేంద్ర మోడీ కి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# అల్లూరి సీతారామరాజు జిల్లా లో ఎస్సి మోర్చా బలోపేతం చేస్తాం

**పాడేరు/అడ్డతీగల, (విశాఖ సమాచారమ్):** బీజేపీ ఎస్సి మోర్చా ని అల్లూరి సీతారామరాజు జిల్లా లో బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ ఎస్సి మోర్చా జిల్లా ఇంచార్జ్ రవికుమార్ పెనుమాక పిలుపునిచ్చారు, బుధవారం రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండలం లో జిల్లా బీజేపీ కార్యదర్శి స్వప్న కుమారి స్వగృహంలో బీజేపీ మండల అధ్యక్షుడు విష్ణు మూర్తి అధ్యక్షత న బీజేపీ బీజేపీ ఎస్సి మోర్చా బస్తీ సంపర్క అభియాన్ (వీధిసమావేశాలు) ప్రచార కరపత్రాలు విడుదల చేసారు, ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి మాట్లాడుతూ బీజేపీ పార్టీ ని అన్నివర్గాల ప్రజలు కు సంక్షేమ పథకాలు అందిచేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా ప్రతీ ఒక్కరూ కు 5 కేజీ ల బియ్యాన్ని ఇస్తున్నామని ,ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పిస్తున్నామని, ప్రతీ కుటుంబాలకు మరుగుదొడ్లు, మంచినీటి సరఫరా కోసం జలజీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామాల్లో



మంచినీరు అందిస్తుంది మోడీ ప్రభుత్వం అని అన్నారు ,రంపచోడవరం నియోజకవర్గంలో 30 వేల మంది ఎస్సి లు ఉన్నారని అందరికీ పథకాలను అందించేందుకు కృషి చేస్తామని ఎస్సి మోర్చా బలోపేతం చేస్తున్నారు ఆమె అన్నారు,ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి యామగిరి అర్జున్, మండల బీజేపీ అధ్యక్షుడు ఎమ్ విష్ణు మూర్తి,కిసాన్ మోర్చా సతీష్ ,జిల్లా ఎస్సి మోర్చా కార్యదర్శి పి చంద్రిక,కార్యవర్గ సభ్యులు జయ పి,తదితరులు పాల్గొన్నారు.









VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.